విశాలాంధ్ర

కృష్ణా, ఎన్టీఆర్
గుంటూరు, పల్నాడు

శనివారం 14 సెప్టెంబరు 2024 8 పేజీలు

ఇక ఆపరేషన్ బుడమేరు: కలెక్టర్

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : భవిష్యత్తులో బుడమేరు వరద ముంపు నుంచి శాశ్వత పరిష్కారానికి ప్రభుత్వం ఆపరేషన్ బుడమేరుకు అత్యంత ప్రాధాన్యమిస్తోందని, ఈ నేపథ్యంలో సర్వే, ల్యాండ్ రికార్డ్సు, ఇరిగేషన్, వీఎంసీ, రెవిన్యూ అధికారులు సంయుక్తంగా తనిఖీలు చేసి సర్వే నెంబర్లుతో సహా ఆక్రమణలపై పూర్తి నివేదిక సత్వరం సమర్పించాలని జిల్లా కలెక్టర్ డా.జీ.సృజన ఆదేశించారు. ఆపరేషన్ బుడమేరు కార్యక్రమంలో భాగంగా స్థానిక కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ శుక్రవారం సర్వే, భూ రికార్డులు, వీఎంసీ, రెవిన్యూ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బుడమేరు పరివాహక ప్రాంతంలో కురిసిన కుంభవృష్టితో ఊహించని విధంగా 40వేల క్యూసెక్కుల వరద పోటెత్తటంతో బుడమేరుకు గండ్లు పడి పంట పొలాలతో పాటు నగరంలో మిగతా 2 లో

జిల్లాలో 17 నుంచి
స్వచ్ఛతా హి సేవా కార్యక్రమాలు: కలెక్టర్

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : జిల్లాలో స్వచ్ఛతా హి సేవా కార్యక్రమాలు ఈ నెల 17 నుంచి అక్టోబరు 1వ తేదీ వరకు ప్రభుత్వం నిర్దేశించిన మార్గ దర్శకాల ప్రకారం సంబంధిత శాఖలు విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఎస్‌నాగలక్ష్మీ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీ అధ్యక్షతన స్వచ్ఛతా హీ సేవా 2024 కార్యక్రమాల నిర్వహణకు సంబంధించి సంబంధిత శాఖల అధికారులతో జిల్లా స్థాయి స్టీరింగ్ కమిటీ సమావేశం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అక్టోబరు 2 గాంధీ జయంతి సందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు జిల్లాలోని పట్టణాలు, గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలను పెద్దఎత్తున భాగస్వామ్యులను చేస్తూ శుభ్రతను, పరిశుభ్రతను పెంపొందించటం, అవగాహన కల్పించే లక్ష్యంతో పాటు, పారిశుద్ధ్య కార్మికుల సంక్షేమ కార్యక్రమాలను, స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాలను నిర్వహిస్తారని అన్నారు. ఈ నెల 17వ తేదీ నుంచి మిగతా 2 లో

బందరు ప్రభుత్వాసుపత్రిలో
రోగుల అవస్థలు

- గంటల తరబడి క్యూలైన్లలో నిలబడాల్సిన దుస్థితి
- సర్వజనీన ఆసుపత్రిని విస్తరణ ఆవశ్యకం

విశాలాంధ్ర బ్యూరో-మచిలీపట్నం : సీజనల్ వ్యాదులు విజృంభించడంతో మచిలీపట్నం సర్వజనీన ప్రభుత్వ ఆసుపత్రికి రోగుల తాకిడి భారీగా పెరిగింది. దీంతో అవసరమైన వారికి బెడ్‌లు కేటాయించలేని పరిస్థితి ఏర్పడింది. రక్త పరీక్ష కౌంటర్లు సంఖ్య పెంచకపోవడం రోగులను ఇబ్బందులకు గురిచేస్తోంది. వ్యాధి తీవ్రతతో నీరసంగా ఉన్న రోగులే రక్త నమూనాలను ఇవ్వడానికి గంటల తరబడి క్యూలైన్లలో నిలబడాల్సిన దుస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో రోగులందరికి మెరుగైన సేవలు అందించడానికి వీలుగా మచిలీపట్నం సర్వజనీన ఆసుపత్రిని విస్తరించాలనే చర్చ జరుగుతోంది. ఏలూరు జిల్లా ముదినేపల్లి మండలం వైపాక గ్రామానికి చెందిన ఎం.లక్ష్మణరావు టైఫాయిడ్, కామెర్లు వ్యాధితో బాధపడుతున్నాడు. బందరు మండలం రుద్రవరం గ్రామానికి చెందిన వరలక్ష్మి జ్వరతీవ్రతతో బాధ పడుతున్నారు. స్థానికంగా వైద్యం అందించినా స్వాంతన చేకూరక పోవడంతో వీరిద్దరినీ మచిలీపట్నంలోని సర్వజనీన ఆసుపత్రికి తీసుకెళ్లారు. బెడ్‌లు ఖాళీ లేకపోవడంతో ఆసుపత్రి హాల్లోనే ఇద్దరికీ చికిత్స చేయడం మొదలెట్టారు. ఒకే స్టాండ్‌కు రెండు సిలైన్ బాటిళ్లను అమర్చి వీరికి చికిత్స చేస్తున్నారు. ఇది వీరిద్దరి సమస్య మాత్రమే కాదు ఈ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పలువురు ఇదే పరిస్థితి ఎదుర్కొంటున్నారు. మరోపక్క సీజనల్ డెంగీ, టైఫాయిడ్, చికున్ గున్యా తదితర వ్యాధులు పెరగటంతో ఆసుపత్రికి మిగతా 2 లో

రూ.284 కోట్లతో రాజమండ్రి రైల్వేస్టేషన్ అభివృద్ధి

అధికారులతో ఎంపీ పురందేశ్వరి సమీక్షలు

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : కేంద్ర ప్రభుత్వం గతిశక్తి పేరుతో రైల్వేస్టేషన్‌లను నూతన అత్యాధునిక హంగులతో ప్రతిష్టాతంగా తీసుకుని చేపట్టిన రాజమండ్రి రైల్వేస్టేషన్ మేజర్ అప్‌గ్రేడేషన్ పనులు జరుగుతున్న తీరును రాజమండ్రి పార్లమెంట్ సభ్యురాలు దగ్గుబాటి పురందేశ్వరి రైల్వే అధికారులతో సమీక్షలు నిర్వహించారు. శుక్రవారం డివిజనల్ కాన్ఫరెన్స్ హాల్‌లో రైల్వే అధికారులతో జరిగిన సమీక్షా సమావేశంలో రాజమండ్రి పార్లమెంటు సభ్యురాలితో పాటు డిఆర్ఎం నరేంద్ర ఎ. పాటిల్, గతి శక్తి అధికారులు, బ్రాంచ్ అధికారుల బృందం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రాజెక్ట్ పురోగతిని డీఆర్ఎం వివరించారు. ఈ సందర్భంగా డిఆర్ఎం మాట్లాడుతూ రాజమండ్రి రైల్వేస్టేషన్‌ను భవిష్యత్తు అవసరాలకు అనుగణంగా రూ.284.88 కోట్ల వ్యయంతో చేపడుతున్న ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ ప్రయాణికులకు అవసరమైన మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. ప్రధానంగా పడమర వైపు: జి+3 అంతస్తులతో కొత్త స్టేషన్ భవనం, తూర్పు వైపు: జి+5 అంతస్తులతో ప్రధాన స్టేషన్ భవనం, సిఒపి లతో ప్లాట్‌ఫారమ్‌ల పూర్తి కవరింగ్,17 ఎస్కలేటర్లు 7 లిఫ్టులను ఏర్పాటు చేస్తున్నామన్నారు. అలాగే 300 కార్లు నిలిపే విధంగా 4 పార్కింగ్ స్థలాలు అభివృద్ధి చేస్తున్నామన్నారు. 24-మీటర్ల వెడల్పు పైకప్పు ప్లాజా, సుమారు 110 మీటర్ల పొడవు, కొత్త ఫుట్ మిగతా 2 లో

విశ్వకర్మ జయంతి వేడుకల ఉత్తర్వులపై కృతజ్ఞతలు
వివరాలు 3 లో

సీతారాం మృతి తీరనిలోటు: ఎమ్మెల్యే
వివరాలు 7 లో

రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి : కలెక్టర్
వివరాలు 8 లో

సీతారాం ఏచూరి మృతి
వామపక్ష ఉద్యమానికి తీరని లోటు: మారుతి

విశాలాంధ్ర-వినుకొండ: సీపీఎం ప్రధాన కార్యదర్శి అమరజీవి కామ్రేడ్ సీతారాం ఏచూరి అనారోగ్యంతో ఆకస్మిక మృతి చెందడం దేశ వామపక్ష ఉద్యమానికి తీరని లోటని సీపీఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతీ వరప్రసాద్ అన్నారు. వినుకొండ పట్టణంలోని సీపీఎం కార్యాలయంలో శుక్రవారం జరిగిన సంతాప సభలో ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచి వామపక్ష భావాలు పుణికి పుచ్చుకొని పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి నిరంతరం పోరుబాటలో పయనించిన అరుణ తార సీతారాం ఏచూరి అన్నారు. 1975 ఎమర్జెన్సీ సమయంలో ఆనాటి ప్రధాని ఇందిరా గాంధీని సైతం జవహర్లాల్ నెహ్రూ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ పదవికి రాజీనామా చేయాలని ఆమె ఇంటి వద్దకు ప్రదర్శనగా వెళ్లి ఎదురుగా నిలబడి రాజీనామా చేయమని అడిగిన ఆనాటి యువ కమ్యూనిస్టు సీతారాం ఏచూరి అని తెలిపారు. ప్రముఖ పార్లమెంటేరియన్‌గా రాజ్యసభ సభ్యులుగా తన వాక్చాతుర్యంతో ప్రజా సమస్యల వాణిని వినిపించుటలో మిగతా 2 లో

శ్రద్ధాంజలి

చిరునవ్వుల పలకరింపులతో అందరి
హృదయాలలో సుస్థిర స్థానం పొందిన
మీరు మా మధ్య లేకపోయినను
మీ మధుర స్మృతులు మా మదిలో
మెదులుతూనే ఉంటాయి. మీ పవిత్ర ఆత్మకు
శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ...

కీ॥శే॥ మలినేని లక్ష్మీకాంతమ్మ గారు
మరణం: 31-08-2024

మీ కుటుంబ సభ్యులు

పెద్దకర్మ: ది. 14-9-24 శనివారం పెదకూరపాడులోని మా స్వగృహం నందు జరుపబడును. తెలియపరచడమైనది.

విశాలాంధ్ర

మొదటి పేజీ తరువాయి

ఇక ఆపరేషన్ బుడమేరు: కలెక్టర్

రెండు లక్షలకుపైగా కుటుంబాలు ముంపుతో తీవ్ర నష్టం పాలయ్యాయన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా బుడమేరు ముంపుకు శాశ్వత పరిష్కారానికి ఆపరేషన్ బుడమేరును ప్రకటించటం జరిగిందన్నారు. ఈ నేపథ్యంలో బుడమేరు ఆక్రమణల నివేదికలను రూపొందించాల్సి ఉందన్నారు. యుద్ధ ప్రాతిపదికన ఆక్రమణల తొలగింపుకు ప్రభుత్వం సిద్ధమవుతోందని, ఎవ్వరికీ ఎలాంటి ఇబ్బంది లేకుండా ఆక్రమణల తొలగింపుకు వివరాలను అందించాల్సి ఉందన్నారు. రెవిన్యూ, మున్సిపల్, పంచాయితీరాజ్ తదితర శాఖల అధికారుల సమన్వయంతో ఆక్రమణలపై నివేదిక సమర్పించాలన్నారు. వరద నీటి ప్రవాహ సామర్థ్యాన్ని పెంచేందుకు ఆక్రమణలు తొలగింపు, పూడిక తీత, బుడమేరు డైవర్షన్ చానల్‌కు గండ్లు పడకుండా కట్టను పటిష్టపర్చటం కీలకమని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్సు ఏడీ శ్రీనివాసు, సీపీ ప్రసాద్ పాల్గొన్నారు.

బందరు ప్రభుత్వాసుపత్రిలో రోగుల అవస్థలు

జ్వరంతో బాధపడుతూ వచ్చే పేషెంట్లకు రక్త నమూనా పరీక్ష చేయించడం, ప్లేట్‌లెట్లు కౌంట్ చేయడం తప్పనిసరిగా మారింది. బెడ్ల దగ్గరకు వెళ్లి రక్త నమూనాలు సేకరించే పరిస్థితిలో లేదు. దీంతో రక్త పరీక్ష కేంద్రం వద్ద రక్త నమూనాలను ఇవ్వడానికి గంటల తరబడి పేషెంట్లు నిరీక్షించాల్సి వస్తోంది. మరోపక్క వ్యాధిగ్రస్తులకు సహాయకులుగా వచ్చే వారికి వెయిటింగ్ హాల్ లేదు. ఎక్కడ ఖాళీ ఉంటే అక్కడ ఆసుపత్రి లోపల, వెలుపల, చెట్లకింద కూర్చొని రోగులు ఫోన్ చేసిన వెంటనే వారికి సహాయం చేయడానికి బెడ్ దగ్గరకు వెళ్లాల్సి వస్తోంది.

ఆసుపత్రి విస్తరణతోనే సమస్య పరిష్కారం..

మచిలీపట్నంలోని జిల్లా ఆసుపత్రిని ఏడాదిన్నర క్రితం మెడికల్ కళాశాలకు అనుబంధంగా సర్వజనీన ఆసుపత్రిగా మార్చారు. 26 విభాగాల్లో వైద్యరంగంలోని ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్ స్థాయిలోని వారు వైద్య సేవలు అందిస్తున్నారు. మంచి వైద్యం అందుతోందనే ప్రచారం జరగడంతో రోజువారీ ఆసుపత్రికి వచ్చే రోగుల సంఖ్య పెరిగింది. జిల్లాలోని ఐదు నియోజకవర్గాలతో పాటు ఏలూరు జిల్లా కైకలూరు, బాపట్ల జిల్లా రేపల్లె తదితర ప్రాంతాల నుంచి ఆసుపత్రికి వస్తున్నారు. గతంలో రోజూ ఓపి 500 ఉండగా సర్వజనీన ఆసుపత్రిగా మార్చిన తర్వాత 800కి పెరిగింది. సీజనల్ వ్యాధుల కారణంగా ఆ సంఖ్య మరింత పెరిగింది. నీరసించిన వారిలో ఎక్కువ మందిని ఇన్‌పేషంట్లుగా చేర్చుకోని సేవలు అందించాల్సి వస్తోంది. ఆసుపత్రిలో వివిధ విభాగాల్లో 550 బెడ్లు ఉన్నా చాలడం లేదు. జిల్లా కేంద్రంలోని సర్వజనీన ఆసుపత్రిని విస్తరించి కనీసం 1000 పడకలు ఏర్పాటు చేయడంతో పాటు రోగులు ఇబ్బంది పడకుండా రక్త ఇతర వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహణకు, వైద్య సేవలకు అవసరమైన సిబ్బందిని నియమించాల్సిన అవసరం ఉంది.

ఆసుపత్రికి రోగులు పెరిగారు: మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్

జిల్లా ఆసుపత్రి మెడికల్ కాలేజీకి అనుబంధంగా సర్వజనీన ఆసుపత్రిగా మార్చిన తర్వాత రోగుల తాకిడి పెరిగింది. ఆసుపత్రికి వచ్చేవారికి ఎటువంటి సమస్యలు లేకుండా మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నాం. ఒక్కొసారి బెడ్ల సమస్య ఎదురౌతోంది. అందరికి సర్దుబాటు చేస్తున్నాం అని మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ సుందరాచారి తెలిపారు.

ఏచూరి మృతి వామపక్ష ఉద్యమానికి తీరని లోటు

దిట్టగా పేరొందిన వ్యక్తి అన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం మతోన్మాద పోకడలతో ప్రజల మధ్య మత విద్వేషాలు రగిలిస్తూ అన్న దమ్ముల వలె జీవిస్తున్న ప్రజల మధ్య ద్వేషాగ్నులు రగిలిస్తోందని ఈ నేపథ్యంలో దేశంలో వామ పక్షాలు కలిసి పని చేయవలసిన రోజులు వచ్చాయని ఆయన ఎంతగానో ఆశించారని అన్నారు. నరేంద్ర మోడీ కార్పొరేట్ శక్తులకు అంబానీ అదాని లాంటి బడా పెట్టుబడిదారుల ఆస్తులు పెరుగుదలకు సహకరిస్తున్నారని, పార్లమెంటులో ఇటువంటి శక్తులను ఎదిరించుటలో కమ్యూనిస్టు నేతలలో ప్రముఖుడైన సీతారాం ఏచూరి ఆకస్మిక మరణం దేశ ప్రజలకు తీరని నష్టమని ఆయన అన్నారు. సీపీఎం నాయకులు బొంకూరి వెంకటేశ్వర్లు, కే. హనుమంత రెడ్డి, శివరామకృష్ణ తదితరులు మాట్లాడుతూ దేశం ఒక నిక్కార్సైన కమ్యూనిస్టు నేతను కోల్పోయిందని కొనియాడారు. ఆయన ఆశయాల బాటలో పయనించాలని కోరారు. సంతాప సమావేశంలో కోటిరెడ్డి, రంజాన్ బి, ఉపాధ్యాయ సంఘ నాయకులు నాగేంద్రం మాస్టారు నవీను సత్యనారాయణ పాల్గొని మాట్లాడి ఘనంగా నివాళులర్పించారు.

రూ.284 కోట్లతో రాజమండ్రి రైల్వేస్టేషన్ అభివృద్ధి

ఓవర్ బ్రిడ్జిలు (ఎఫ్.ఓ.బి), ఇరువైపులా 6 మీటర్ల వెడల్పు,భవిష్యత్తులో తూర్పు వైపున అదనపు ప్లాట్‌ఫారమ్‌ను ఏర్పాటు చేస్తారన్నారు. అనంతరం పురందేశ్వరి మాట్లాడుతూ పనులు అన్ని శరవేగంగా పూర్తి నాణ్యత ప్రమాణాలతో పూర్తి చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నుండి అవసరమైన సహాయసహకారాలు అందించే విధంగా తాను కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఏడిఆర్ఎ పి.ఇ. ఎడ్విన్ (ఇన్‌ఫ్రాస్ట్రక్చర్),గతి శక్తి సిపిఎం సిహెచ్‌పిఆర్.విట్టల్, సీనియర్ డిసిఎం వి. రాంబాబు తదితర అధికారులు పాల్గొన్నారు.

వరద బాధితులకు తులసి సీడ్స్ రూ.కోటి విరాళం



విశాలాంధ్ర-గుంటూరు సిటీ: వరద బాధితుల సహాయార్థం ముఖ్యమంత్రి సహాయనిధికి తులసి సీడ్స్ కోటి రూపాయల భారీ విరాళాన్ని ప్రకటించింది. తులసి సీడ్స్ చైర్మన్ తులసి రామచంద్ర ప్రభు, ఆయన కుమారుడు తులసి సీడ్స్ మేనేజింగ్ డైరెక్టర్ తులసి యోగిష్ శుక్రవారం కోటి రూపాయల భారీ విరాళాన్ని చెక్కు రూపంలో ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని స్వయంగా కలిసి అందచేసారు. ఏటుకూరు మాజీ సర్పంచ్ ఉగ్గిరాల సీతారామయ్య తమ వంతు సహాయంగా రెండు లక్షల రూపాయలను ముఖ్యమంత్రి సహాయ నిధికి అందజేశారు. అదే విధంగా తులసి గ్రూప్ ఉద్యోగులు తమ ఒకరోజు వేతనం రూ.5,43,000లను చెక్కు రూపంలో తులసి గ్రూపు సంస్థలలో ఒకటైన 'డైహార్ట్ డైస్ ప్రైవేట్ లిమిటెడ్' ప్రొడక్షన్ మేనేజర్ పచ్చా వాసుదేవ్ ద్వారా ముఖ్యమంత్రి సహాయ నిధికి అందజేశారు.

బాలినేనిని అధికార పార్టీలోకి చేర్చుకోవద్దు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం: గత 5 సంవత్సరాల కాలంలో మాజీమంత్రి బాలినేని శ్రీనివాస్ రెడ్డి చేసిన అక్రమాలు, అవినీతికి రక్షణ కవచంగా ఉండటానికి ఆంధ్రప్రదేశ్ లోనే అధికార పార్టీలుగా ఉన్న తెలుగుదేశం, జనసేన, భారతీయ జనతా పార్టీలలోకి చేరటానికి ప్రయత్నిస్తున్నారని జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బాలినేని అవినీతి అక్రమాలపై సమగ్ర దర్యాప్తు జరపాలని కోరారు. టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్, బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుపాటి పురందేశ్వరి, బాలినేని శ్రీనివాస్ రెడ్డి గతంలో చేసిన అవినీతి అక్రమాలను దృష్టిలో ఉంచుకొని వారి వారి పార్టీలలో చేర్చుకోరాదని కోరారు.

ముగిసిన స్కిల్ ట్రైనింగ్ ప్రోగ్రాం

విశాలాంధ్ర-పెదనందిపాడు: స్థానిక పిఎఎస్ కళాశాల నందు డిగ్రీ, ఎంసీఏ విద్యార్థిని, విద్యార్థులకు గత నెల రోజులుగా నిర్వహిస్తున్న ఎంప్లాయబిలిటీ స్కిల్ ట్రైనింగ్ ప్రోగ్రాం శుక్రవారంతో ముగిసింది.

ర్యాగింగ్‌తో భవిష్యత్తును కోల్పోతారు: ఎస్పీ

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : ర్యాగింగ్ చేయడం వలన మీ బంగారు భవిష్యత్తును కోల్పోతారని గుంటూరు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ విద్యార్థులను ఉద్దేశించి అన్నారు. స్థానిక ఆర్‌వీఆర్ అండ్ జేసీ ఇంజనీరింగ్ కళాశాలలో యాంటీ ర్యాగింగ్ అనే అంశంపై శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎస్పీ ర్యాగింగ్ వలన జరిగే నష్టాలను విద్యార్థులకు తెలియజేశారు. విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, మీపై ఎన్నో ఆశలు పెట్టుకుని మీ తల్లిదండ్రుల కల నెరవేర్చాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డీఎల్ఎస్ఏ సెక్రటరీ లీలావతి, డైరెక్టర్ అకాడమిక్ ఆర్ అండ్ డీ డాక్టర్ కె.రవీంద్ర, డైరెక్టర్ ఫైనాన్స్ అడ్మిన్ ఎన్‌వీ శ్రీనివాసరావు, కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ రాయపాటి గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛతా హి సేవా విజయవంతం చేద్దాం: కమిషనర్

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : ఈ నెల 17 నుంచి అక్టోబర్ 2 వరకు స్వచ్ఛతా హి సేవా కార్యక్రమాన్ని గుంటూరు నగరంలో ప్రజలు, ప్రజా ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యంతో విజయవంతం చేయడానికి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు విభాగాధిపతులను ఆదేశించారు. శుక్రవారం కమిషనర్ క్యాంప్ కార్యాలయంలో గుంటూరు నగరంలో స్వచ్ఛతా హి సేవా కార్యక్రమ అమలుపై విభాగాధిపతులు, ఇతర అధికారులతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రజల్లో స్వచ్ఛతపై అవగాన కల్పించడం, ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. ఎస్ఈ ఎం.శ్యాం సుందర్, సిటీ ప్లానర్ డి.రాంబాబు, ఎంహెచ్ఓ మధుసూదన్, తూర్పు ఎంహెచ్ఓ(ఇంచార్జి) రామారావు, మేనేజర్ ప్రసాద్, ఏడిహెచ్ రామారావు తదితరులు పాల్గొన్నారు.

వరద బాధితుల సహాయార్థం విరాళాలు అందజేత

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : గుంటూరు జిల్లాలో వరద బాధితుల సహాయార్థం వెంకట రమణ ఎడ్యుకేషనల్ సొసైటీ రూ.60 వేలు, గుంటూరు డిస్ట్రిక్ట్ కోల్డ్‌స్టోరేజ్ ఓనర్స్ అసోసియేషన్ రూ.5 లక్షలు, కంచర్ల సుబ్బారావు రూ.25 వేలు చెక్కును శుక్రవారం కలెక్టరేట్‌లోని కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మికి అందజేశారు.

17 నుంచి స్వచ్ఛతా హి సేవా కార్యక్రమాలు

(మొదటి పేజీ తరువాయి) అక్టోబరు 1వ తేది వరకు పక్షం రోజులు కార్యక్రమాలు నిర్దేశించిన షెడ్యూలు ప్రకారం నిర్వహించాలన్నారు. ప్రతి రోజు ప్రజల భాగస్వామ్యంతో స్వచ్ఛత కార్యక్రమాల నిర్వహణ, అవగాహన కల్పించటం, పరిశుభ్రత లక్ష్యంగా వివిధ కార్యక్రమాలు నిర్వహించటం, పారిశుద్ధ్య కార్మికుల సంక్షేమం, ఆరోగ్య కార్యక్రమాలు తప్పనిసరిగా నిర్వహించాలన్నారు. పట్టణాల్లోను, గ్రామాల్లోను అక్టోబరు 17వ తేది నుంచి నిర్వహించాల్సిన కార్యక్రమాలను జిల్లా కలెక్టర్ వివరించారు. గుంటూరు నగరపాలక సంస్థతో పాటు, ఎంటీఎంసీ, పొన్నూరు, తెనాలి మున్సిపాల్టీలలో కార్యక్రమాల నిర్వహణను గుంటూరు నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ నోడల్ అధికారి గాను, గ్రామాల్లోను అన్ని పంచాయితీలలో కార్యక్రమాలను జిల్లా పంచాయితీ అధికారి నోడల్ అధికారిగా పర్యవేక్షించాలన్నారు. జిల్లా స్థాయిలో పట్టణాల్లోను, గ్రామీణ ప్రాంతాలలోను ఒక మెగా కార్యక్రమం నిర్వహించటానికి అధికారులు ప్రణాళికలు రూపొందించాలన్నారు. ఈ నెల 17వ తేదీన అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో, విద్యా సంస్థల్లో స్వచ్ఛత ప్రతిజ్ఞ నిర్వహించాలన్నారు. అదేవిధంగా పక్షం రోజుల్లో నిర్దేశించిన థీమ్‌లు ప్రకారం మాస్ క్లీనింగ్ కార్యక్రమాలు, దోమల నివారణకు యాంటీ లార్వా కార్యక్రమాలు, మొక్కలు పెంపకం, ప్రభుత్వ కార్యాలయాలు, పార్కులలో పరిశుభ్రత కార్యక్రమాలు, వ్యర్థాల డంప్‌లు శుభ్రపరచటం తదితర కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి పెద్ది రోజా, నగరపాలక సంస్థ అదనపు కమిషనరు రాజ్యలక్ష్మీ, డ్వామా పీడీ ఉమాదేవి, డీఆర్‌డీఏ పీడీ హరిహరనాథ్, సాంఘిక సంక్షేమ శాఖ ఉప సంచాలకులు మధుసూదన రావు, జిల్లా పంచాయితీ అధికారి శ్రీదేవి, జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓ మోహనరావు, సమగ్ర శిక్ష ఏపీసీ విజయలక్ష్మీ, లీడ్ బ్యాంకు మేనేజరు మహిపాల్ రెడ్డి, డీపీఎం శ్రావణ్ కుమార్, మున్సిపల్ ఆర్‌డీ కార్యాలయం ఏఓ షాలిని పాల్గొన్నారు.

ఆచార్య ఆత్రేయ 35వ వర్ధంతి

విశాలాంధ్ర-తెనాలి : ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్య మండలి, అభ్యుదయ కళాసమితి సంయుక్త ఆధ్వర్యంలో సినీరచయిత ఆచార్య ఆత్రేయ 35వ వర్ధంతి సభ తెనాలి గాంధీనగర్ ఇస్కఫ్ హాలులో శుక్రవారం జరిగింది. సభకు జిల్లా ప్రజానాట్య మండలి కార్యదర్శి గాయకుడు దేవరపల్లి నీలాంబ్రం అధ్యక్షత వహించారు. కన్వీనర్ తన్నీరు శివశంకర్ స్వాగతం పలికారు. ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో జరుగుతున్న అమర కళాకారుల సంస్మరణ కార్యక్రమానికి హాజరైన రచయిత, దర్శకుడు, నటుడు, ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత బనాల మల్లేశ్వరరావు మాట్లాడుతూ అభ్యుదయ సాహిత్యంలో పేద ప్రజల, మధ్యతరగతుల వారికి పెద్ద పీటవేసి ప్రజా చైతన్యం కోసం కృషి చేసిన ఆత్రేయను స్మరించుకోవడం నేటి తరానికి వారి చరిత్ర తెలియజేయడం అవసరం అన్నారు. ఆత్రేయ ప్రజానాట్యమండలి ద్వారా కమ్యూనిస్టు పార్టీలో చేరి ప్రజా సేవలో నిమగ్నులయ్యారన్నారు. నెల్లూరు జిల్లాలో యువతరాన్ని చేర్చి నాటక, నాటికలు రాసి వాడవాడలా ప్రదర్శించారని చెప్పారు. తెలుగు నాటకరంగాన్ని గురజాడ అడుగుజాడల్లో నుంచి మలుపు తిప్పి కొత్త టానిక్ ఇచ్చిన ప్రతిభాకారి ఆత్రేయ అన్నారు. రోగస్త సమాజాన్ని తన రచనల ద్వారా చికిత్స చేసి మలుపు తిప్పారని చెప్పారు. తాను రాసిన భయం, కప్పలు, ఈనాడు తదితర నాటకాలు తెలుగునాట మహోజ్వలంగా ప్రదర్శించడం ద్వారా వెలుగొందాయని చెప్పారు. రచయిత రంగిశెట్టి రమేష్ మాట్లాడుతూ ఆయన సినిమాలు మూగమనసులు, డాక్టర్ చక్రవర్తి, మంచిమనసులు, తేనెమనసులు, కలిసి ఉంటే కలదు సుఖం ప్రజల్లో మార్పుకు దోహదపడ్డాయన్నారు. ఆత్రేయ రచయితగానే కాక నటనలో కూడా మేటి అని చెప్పారు. ఎన్నికల్లో కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థులకు తాను రాసిన అంత్యార్పణ నాటిక తయారు చేసి రాష్ట్రం మొత్తం ప్రదర్శనలిచ్చారని చెప్పారు. ఆ నాటికలో ప్రముఖ సినీ నటి బి.వరలక్ష్మి, డైరెక్టర్ విక్టరీ మధుసూధనరావు తదితర సినీనటులు నటించారని తెలిపారు. చిరంజీవి మౌనిక మాట్లాడుతూ తాను ఆత్రేయ గురించి చాలా విషయాలు తెలుసుకున్నానని ఆయన రాసిన పాటలు నేటికి ప్రజల్లో ఆదరణ ఉందని చెప్పారు. గుండె మంటలారిపే చన్నీళ్లను కురిసే పాట, విహారం విషాదమై జాలువారే పాట, మరుపురాని మరువలేని తీపి బాధల జ్ఞాపకాలతో గూడు కట్టే పాట, భగ్నహృదయం తపిస్తూ తపిస్తూ కన్నీటి సెగలమీద తడి ఆరబెట్టుకునే పాట, నిశ్శబ్ద, నిశ్చలన, నిర్వేద జీవన సంగీతాన్ని మోయించే పాట, మనిషి, మనసు, మమత పల్లవిగా మహోన్నతంగా పరిఢవిల్లే పాట ఇలా ఎన్నో పాటలు రాశారని చెప్పారు. ఆత్రేయ మన'సుకవి' మనసుకవిగా ప్రజల హృదయాలలో నిలిచిపోయారని చెప్పారు. చందు సూర్య మాట్లాడుతూ సంభాషణలు ఎక్కువలేకుండా దృశ్య కల్పనలు గావించి భావాన్ని బలంగా చూపడం ఆత్రేయ కలంలోని గొప్పదనం అన్నారు. కార్యక్రమం ప్రారంభంలో ఆత్రేయ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో అరసం నాయకులు బెనహర్, బొల్లిముంత కృష్ణ, భీమేశ్వరప్రసాద్, కన్నెగంటి మధు, యం.వి.రఘునాథరావు, నాగం రమేష్, షేక్ కాలేషా, విజయలక్ష్మి, విజయదుర్గ, విజయసారథి తదితరులు పాల్గొన్నారు.

ఏచూరికి నివాళి

విశాలాంధ్ర-తాడికొండ : సీపీఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరికి సీపీఐ, సీపీఎంలు శుక్రవారం నివాళులర్పించాయి. బస్టాండ్ సెంటర్‌లో ఏచూరి చిత్రపటానికి నివాళులర్పించారు. పేద, బడుగు, బలహీన వర్గాలు, రైతు, వ్యవ సాయ కార్మికుల కోసం ఆయన చేసిన సేవలను పలువురు కొనియాడారు. కార్యక్రమంలో సీపీఐ తాడికొండ నియోజకవర్గ కార్యదర్శి ముప్పాళ్ళ శివశంకరరావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కాబోతు ఈశ్వరరావు, తాడికొండ ఏరియా కార్యదర్శి ఖమ్మంపాడు దేవుని దయ, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా నాయకులు గుర్రంకొండ సత్యానందం, కనకాల పూర్ణచంద్రరావు, ఇమ్మడి రామారావు, జోజి బానావత్ భద్రయ్య పాల్గొన్నారు.

విద్యాసామగ్రి పంపిణీ

విశాలాంధ్ర-మంగళగిరి : మంత్రి నారా లోకేశ్‌కు వచ్చిన నోట్ పుస్తకాలు, పెన్సిల్స్, షార్పనర్స్, ఎరైజర్లను తదితర విద్యాసామగ్రి టీడీపీ నాయకులు పంపిణీ చేశారు. 15వ వార్డులోని బాప్టిస్ట్ పేట మున్సిపల్ స్కూలులో స్థానిక నాయకుల ద్వారా శుక్రవారం పంపిణీ చేయించారు. పట్టణ ఉపాధ్యక్షులు గోవాడ దుర్గారావు మాట్లాడుతూ విద్యాశాఖ మంత్రిగా నారా లోకేష్ విద్యార్థులకు అందిస్తున్న సహకారం ఎంతో గొప్పదని అన్నారు. రాష్ట్ర క్రిస్టియన్ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి పోలుమట్ల ప్రేమ్ కుమార్, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి వెలగపాటి విలియం, పట్టణ కార్యనిర్వాహక కార్యదర్శి కొదమల సురేష్(సైమన్), 15వ వార్డు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మానవత్వం చాటుకున్న రీసెర్చ్ స్కాలర్స్

విశాలాంధ్ర-మంగళగిరి : ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం విద్యార్థులు మానవత్వం చాటుకున్నారు. కష్టకాలంలో ఉన్న విజయవాడ వరద బాధితులకు అండగా నిలిచారు. దుస్తులు, నిత్యావసరాలు, వంట సామాగ్రి, ఆహార పదార్థాలు పంపిణీ చేశారు. రెండు లక్షల విలువైన నిత్యావసరాలు పంపిణీ చేశామని రీసెర్చ్ స్కాలర్స్ వెల్లడించారు. వీరు చేస్తున్న బృహత్తర కార్యక్రమానికి విజయనగరంలోని ఆర్ఎస్ రెడ్డి ఇనిస్టిట్యూట్ విద్యార్థులు అండగా నిలిచారు. ఇనిస్టిట్యూట్‌లో కోచింగ్ తీసుకునే విద్యార్థులు స్వచ్ఛందంగా సహాయక చర్యల్లో పాల్గొన్నారు. ఆర్ఎస్ రెడ్డి ఫౌండేషన్ తరపున ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించామని అధ్యక్షులు రెడ్డి శ్రీను తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ రెడ్డి ఇనిస్టిట్యూట్ విద్యార్థులు, ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం విద్యార్థులు, రీసెర్చ్ స్కాలర్స్ తదితరులు పాల్గొన్నారు.

15న రజక ఉద్యోగస్తుల సదస్సు

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న రజక ఉద్యోగస్తుల మెగా ఆత్మీయ సదస్సు ఈనెల 15వ తేదీ కలెక్టర్ వారి కార్యాలయ ఆవరణలో ఉన్న రెవెన్యూ కల్యాణ మండపం నందు ఉదయం 10 గంటలకు జరుగుతుందని నిర్వాహకులు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా గుంటూరు పశ్చిమ నియోజకవర్గ శాసనసభ సభ్యురాలు గల్లా మాధవి, విశాఖపట్నం చెందిన శాసనమండలి సభ్యులు దువ్వారపు రామారావు, వివిధ శాఖల్లో పని చేస్తున్న రజక ఉద్యోగ ప్రముఖులు, వివిధ రజక సంఘాల నాయకులు, విశ్రాంత రజక ఉద్యోగ ప్రముఖులు హాజరుకానున్నట్లు తెలిపారు.

ఐజీని కలిసిన ఖాజావలి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం: ముస్లిం హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు షేక్ ఖాజావలి గుంటూరు రేంజ్ ఐజి సర్వ శ్రేష్ఠ త్రిపాఠిని శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఐజి త్రిపాఠిని పుష్పగుచ్ఛం.. శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఖాజావలి మాట్లాడుతూ పరిపాలన విషయంలో నిబద్ధతకు మారుపేరు సర్వ శ్రేష్ఠ త్రిపాఠి అని కొనియాడారు. ఆయన ఉన్న విభాగంలో అందరికీ సమన్యాయం చేసే విధంగా పరిపాలన దక్షత ఇవ్వాలని భగవంతుని కోరుతున్నట్లు తెలిపారు. సర్వ శ్రేష్ఠ త్రిపాఠిని కలిసిన వారిలో వినియోగదారుల సంఘం అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, ఎస్ఎం భాష, పూర్ణ చంద్రరావు తదితరులు ఉన్నారు.

అన్నదానం మహాపుణ్యకార్యం : ధర్మచరణ్

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: పేదలకు, నిరాశ్రయులకు అన్నదానం చేయడం మహాపుణ్యకార్యమని వేద సీడ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తులసి ధర్మచరణ్ అన్నారు. స్థానిక గుజ్జనగుండ్లలోని శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం వద్ద శ్రీ గణేష్ మిత్రమండలి ఆధ్వర్యంలో గణపతి విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తొలుత స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, మహా నైవేద్యం సమర్పించి, వేద పండితుల నుంచి ఆశీర్వచనం స్వీకరించిన అనంతరం అన్నదానం మొదలుపెట్టారు. ఈ సందర్భంగా ధర్మచరణ్ మాట్లాడుతూ అన్ని దానాల్లో కన్నా అన్నదానం చాలా గొప్పదని అన్నారు. తొలి ఏడాది శ్రీ గణేష్ మిత్రమండలి ఆధ్వర్యంలో వినాయక చవితి వేడుకలు ఆకాశమే హద్దుగా జరగటం, 7 వేల మందికి అన్నదానం చేయటం, ఇందుకు కుల, మత, వర్గ బేధాలు లేకుండా ప్రతి ఒక్కరు భాగస్వాములై కార్యక్రమాన్ని విజయవంతం చేయటం మంచి శుభపరిణామన్నారు.

సీతారాం ఏచూరి సంతాప సభ

విశాలాంధ్ర-తెనాలి : కామ్రేడ్ సీతారామ్ ఏచూరికి శుక్రవారం చెంచుపేటలోని సీపీఎం కార్యాలయంలో తెనాలి ఏరియా కమిటీ ఆధ్వర్యంలో పార్టీ నాయ కులు, కార్యకర్తలు ప్రగాఢ సంతాపం తెలిపారు. పార్టీ కార్యదర్శి కొల్లిపర బాబుప్రసాద్ ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బాబుప్రసాద్ మాట్లాడుతూ సుందరయ్య తర్వాత సిపిఎం ప్రధాన కార్యదర్శిగా ఏచూరి ఎక్కువ కాలం బాధ్యతలు నిర్వహించారని చెప్పారు. ఏచూరి బహుభాషా కోవిదుడని కొనియాడారు. ప్రపంచంలోని అన్ని కమ్యూనిస్టు పార్టీల నాయకులతో ఆయనకు సౌహార్ద సంబంధాలు ఉన్నాయని, ఆయన లేని లోటు సిపిఎంకే కాకుండా అణగారిన వర్గాలదని చెప్పారు. కార్యక్రమంలో బుద్దిస్ట్ సొసైటి రాష్ట్ర నాయకులు, పోస్టల్ ఎంప్లాయిస్ రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు, భవన నిర్మాణ సంఘం నాయకులు, విద్యుత్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ నాయకులు ఆయనకు నివాళులర్పించారు.

సదస్సుల నిర్వహణకు ప్రతిపాదనలు పంపండి

విశాలాంధ్ర-మంగళగిరి : ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో ఉన్న ఆరు కళాశాలల అధ్యాపకులు 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి నిర్వహించే జాతీయ, అంతర్జాతీయ సెమినార్లు, కాన్ఫరెన్స్‌లు, వర్క్‌షాపులకు సంబంధించి ప్రతిపాదనలు పంపాలని విశ్వవిద్యాలయ యూజీసీ విభాగం ఇన్‌చార్జ్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ వై.అశోక్ కుమార్ తెలిపారు. రెగ్యులర్, సెల్ఫ్ ఫైనాన్స్ విభాగాల అధ్యాపకులు ఈ సదస్సులో నిర్వహణ చేయవచ్చునని పేర్కొన్నారు. ఆయా విభాగాల అధ్యాపకులు అక్టోబర్ 19వ తేదీ లోగా సదస్సుల వివరాలను యూజీసీ సెక్షన్‌కు పంపాలని సూచించారు.

పోషకాహారంపై అవగాహన

విశాలాంధ్ర-పెదనంది పాడు : మండల పరిధిలోని నాగభైర వారి పాలెం, పుసులూరు అంగన్‌వాడీ కేంద్రాలలో పోషకాహార మాసోత్సవంలో భాగంగా శుక్రవారం సూపర్‌వైజర్లు వి.అరుణ, వై.రాజ్యలక్ష్మిలు తల్లులకు తక్కువ ఖర్చుతో పోషకాహారం తయారు చేసుకునే విధానంపై అవగాహన కల్పించారు. ఆహారంలో చిరుధాన్యాలు, ఆకుకూరలు, పాలు, పండ్లు ఉండాలన్నారు. ఉసిరి, జామ, బత్తాయి ద్వారా రక్తహీనతను నివారించవచ్చునని తెలిపారు. బాలసంజీవని కిట్లలో ఉండే పోషకాహార విలువలను తెలియజేశారు. ఈ సందర్భంగా అందరూ పోషకాహారం తీసుకునే విధంగా తల్లులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

విష జ్వరాలపై జాగ్రత్త వహించాలి

విశాలాంధ్ర-పెదకూరపాడు: మండలంలో గత కొన్ని రోజులుగా డెంగ్యూ, మలేరియ విష జ్వరాలు ప్రబలుతున్నాయని 75 తాళ్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య నిపుణులు డాక్టర్ వెలిగొండ రెడ్డి తెలిపారు. అకాల వర్షాల కారణంగా వాతావరణంలో మార్పుల వలన కలిషిత నీరు చేరడంతో వ్యాధులు ప్రబలుతున్నాయని తెలిపారు. డ్రైనేజీ కాలవల్లోని కలుషిత నీరు చేరి దోమలు ఎక్కువ ఉండటం వలన గ్రామాల్లో విష జ్వరాలు ప్రబలి దవఖానాలు నిండిపోతున్నాయని తెలిపారు. పంచాయతీ అధికారులు పారిశుధ్య పనులు చేపట్టి ఫాగింగ్ నిర్వహించి అస్తవ్యస్తంగా ఉన్న డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరిస్తే రోగాలు దరిచేరవని ప్రజలు తెలిపారు. ఆరోగ్యశ్రీ సిబ్బంది ప్రత్యేక అవగాహన కల్పించి మురుగు నిలవల్లేకుండ ఉండేలా, దోమతెరలు వాడుకునేలా చర్యలు చేపట్టాలన్నారు.

విశ్వకర్మ జయంతి వేడుకల ఉత్తర్వులపై కృతజ్ఞతలు

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: విశ్వకర్మ జయంతి వేడుకలను ప్రభుత్వం అధికారికంగా ప్రభుత్వ పండుగ నిర్వహించేందుకు ఉత్తర్వులు జారీ చేయడం పట్ల ఆంధ్రప్రదేశ్ విశ్వబ్రాహ్మణ సంక్షేమ సంఘం కూటమి ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసింది. శుక్రవారం విలేకరుల సమావేశంలో ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పావులూరి హనుమంత రావు మాట్లాడుతూ గత కొన్ని రోజుల క్రిత బీసీ సంక్షేమ శాఖ మంత్రిని కలిసి విశ్వకర్మ జయంతి వేడుకల నిర్వహణపై వివరించడం జరిగిందని, దీనిపై స్పందించిన మంత్రి వెంటనే ముఖ్యమంత్రి కార్యాలయానికి నోట్ పంపగా వెంటనే ప్రభుత్వం విశ్వకర్మ జయంతి వేడుకలను ప్రభుత్వ అధికారికంగా నిర్వహించేందుకు అన్ని జిల్లా కలెక్టర్లకు ఉత్తర్వులు జారీ చేసిందని తెలిపారు. ఉత్తర్వులు జారీ చేయడం పట్ల ఏపీ విశ్వబ్రాహ్మణ సంక్షేమ సంఘం తరపున ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కి, బీసీ సంక్షేమ శాఖ మంత్రికి, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు దగ్గుబాటి పురందేశ్వరి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్న వేడుకలలో స్థానిక జిల్లా కలెక్టర్లు అందరూ కూడా సమన్వ యంతో జిల్లా మంత్రులు, శాసనస భ్యులను, అధికారులను సమన్వయం చేసుకుంటూ ఘనంగా నిర్వహించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్న వేడుకల ద్వారా రాష్ట్రంలో ఉన్న 25 లక్షల మంది విశ్వబ్రా హ్మణులు సమస్యలను ప్రభుత్వానికి ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లేందుకు ఇది చాలా ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర మహి ళా కమిటీ అధ్యక్షులు అంగలకుదురు సుశీల, గుంటూ రు జిల్లా అధ్యక్షులు అద్దంకి భద్రయ్య, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎం.నాగరాజ కుమారి, ప్రధాన కార్యదర్శి కందేపు వెంకటరావు, నగర అధ్యక్షులు బ్రహ్మముడి కోటీశ్వరరావు, రామకృష్ణ, అత్తలూరి వీరబ్రహ్మాచా ర్యులు, కదిరి ఈశ్వర చారి తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ విరాళాల సేకరణ

విశాలాంధ్ర-తాడికొండ : విజయవాడ వరద బాధి తుల సహాయార్థం శుక్రవారం సీపీఐ ఆధ్వర్యంలో తాడికొండలో విరాళాలు సేకరణ జరిగింది. పలు వ్యాపార సంస్థలు, దుకాణాలు, గ్రామస్తులు, చిరు వ్యాపారులు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. మానవతా దృక్పథంతో ప్రజలు ముందుకు వచ్చి వరద బాధితులకు సహాయ సహకా రాలు అందించాలని సీపీఐ పిలుపునిచ్చింది. సీపీఐ తాడికొండ నియోజకవర్గ కార్యదర్శి ముప్పాళ్ళ శివశంకరరావు, వ్యవ సాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కాబోతు ఈశ్వరరావు, తాడికొండ ఏరియా కార్యదర్శి ఖమ్మంపాడు దేవుని దయ, రైతు సంఘ నాయకులు గుర్రంకొండ సత్యా నందం, చింతల భాస్కరరావు, రేపూడి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

వీసీతో ఎయిడెడ్ డిగ్రీ కళాశాలల సంఘం భేటీ

విశాలాంధ్ర-మంగళగిరి : ఆంధ్రప్రదేశ్ డిగ్రీ కళాశాలల సంఘం శుక్రవారం ఏఎన్‌యూ ఇన్‌చార్జ్ వీసీ ప్రొఫెసర్ కె.గంగధరరావును కలిశారు. ఈ సందర్భంగా వారు విశ్వవిద్యాలయం డిసెంబర్ నుంచి నిర్వహించనున్న డిగ్రీ మొదటి సెమిస్టర్ పరీక్షల ప్రశ్నపత్రాల రూపకల్పనలో మార్పులు చేయాలని కోరారు. గతంలో ఆబ్జెక్టివ్ విధానంలో ప్రశ్నాపత్రం ఇవ్వడం వల్ల అనేక మంది విద్యార్థులు నష్టపోయారని వారికి తక్కువ మార్కులు వచ్చాయని పేర్కొన్నారు. ఇకపై విద్యార్థులు నష్టపోకుండ డిస్క్రిప్టివ్ విధానాన్ని అమలు చేయాలని కోరారు. రాష్ట్రంలోని పలు యూనివర్సిటీలు డిస్క్రిప్టివ్ విధానాన్ని అమలు చేస్తున్నట్లు వీసీ దృష్టికి తీసుకెళ్లారు. అదేవిధంగా డిగ్రీ జవాబు పత్రాల మూల్యాంకనకు సంబంధించి చెల్లించే రెమ్యూనరేషన్ పెంచాలని కోరారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా మార్పులు చేయాలని కోరారు. వీసీని కలిసిన వారిలో ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ కళాశాలల అధ్యాపక సంఘం అధ్యక్షులు గుగ్గిలం నాగరాజు, ఆంధ్రప్రదేశ్ ఎయిడెడ్ డిగ్రీ కళాశాలల సంఘం అధ్యక్షుడు కె.మోహనరావు, శేషగిరిరావు, చలం, రవీంద్ర తదితరులు ఉన్నారు.

దోమల నివారణకు చర్యలు

విశాలాంధ్ర-తెనాలి : మునిసిపాలిటిలో వివిధ చోట్ల నీరు నిల్వ ఉన్న కుంటలు, చెరువులలో దోమలు వాటి ముందు లార్వాదశలోని వాటిని నిర్మూలనకు కిమోఫాస్ మందును చల్లినట్లుగా మున్సిపల్ కమిషనర్ బి.శేషన్న శుక్రవారం తెలిపారు. డ్రోన్ సాయంతో కిమోఫాస్ మందును నీరు నిల్వ ఉన్న కుంటలు, రజిక చెరువులు, పలు చోట్ల చల్లినట్లు చెప్పారు. ప్రజలు నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని హితవు పలికారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ తాడిబోయిన రాధిక, ఆరోగ్య అధికారిణి హెలెన్ నిర్మల, శానిటరి సిబ్బంది, ప్రభుతులు పాల్గొన్నారు.

తహశీల్దార్‌ను కలిసిన రేషన్ డీలర్ అసోసియేషన్ సభ్యులు

విశాలాంధ్ర-తాడేపల్లి : రేషన్ డీలర్ల రాష్ట్ర ఉపాధ్యక్షులు, తాడేపల్లి మండల అధ్యక్షులు రమేష్ అధ్యక్షతన తాడేపల్లి తహశీల్దార్‌గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన డి.సీతారామయ్యని తాడేపల్లి మండల రేషన్ డీలర్స్ అసోసియేషన్ తరపున శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాడేపల్లి మండల డిప్యూటీ తహశీల్దార్ సతీష్, తాడేపల్లి మండల ఆర్ఐ వంశీ, సీనియర్ డీలర్ భోగాల బ్రహ్మానందరావు, సీనియర్ డీలర్ వక్కలగడ్డ సాంబశివరావు కుమారుడు చంద్రశేఖర్, డీలర్ గోలి ఆంథోని కుమారుడు విజయ్, కడియం దుర్గ వరప్రసాదరావు, మూర్తి, సుందర్‌రావు, దొంత బాలాజీ, దొంతిరెడ్డి బసిరెడ్డి, శ్యామ్, గాలయ్య తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర

సీతారాం ఏచూరికి సీపీఐ నివాళి

విశాలాంధ్ర - కారంపూడి : సీపీఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి ఆకస్మిక మృతిపై మండల సీపీఐ నాయకులు సంతాపం వ్యక్తం చేస్తు ఆయన చిత్ర పటానికి ఘన నివాళులు అర్పించారు. శుక్రవారం మండల కార్యదర్శి సైదా ఇంటి వద్ద వారు మాట్లాడుతు సీతారాం ఏచూరి విద్యార్థి దశ నుంచి వామపక్ష భావజాలంతో అంచెలంచెలుగా ఎదిగారన్నారు. గొప్ప రాజకీయవేత్త, పార్లమెంటేరియన్‌ను కోల్పోయామన్నారు. ఆయన మృతి వామపక్షాలకు తీరనిలోటన్నారు. ఆయన ఆశయసాధనకు అందరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శులు కూరాకుల వెంకటశివయ్య, మేకపోతు చినకోటిరెడ్డి, పట్టణ కార్యదర్శి సూరె హనుమంతరావు, నూనె వెంకటేశ్వర్లు, ఏకె నాగమణి, మణిదీప్, శశిదేవి పాల్గొన్నారు.

గణిత శాస్త్ర అవగాహన సదస్సు

విశాలాంధ్ర-వినుకొండ: స్థానిక వెల్లటూరు రోడ్డు లోని గుడ్ షెఫర్డ్‌స్కూల్లో డాక్టర్ ఇన్నారెడ్డి గణిత శాస్త్రంపై అవగాహన సదస్సు శుక్రవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతు గణిత శాస్త్రం లేకుండా మానవ జీవితమే లేదని తెలిపారు. జీవితం అంటేనే కూడికలు, తీసివేతలు, అంకెలు, గణాంకాలు అన్నారు. స్కూల్ ప్రిన్సిపాల్ జి లక్ష్మీ సునీత మాట్లాడుతూ అన్ని సబ్జెక్టులలో అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ సదస్సులో సుమారు 30 గణిత నమూనాలు ప్రదర్శించి విద్యార్థులకు అవగాహన కల్పించామని తెలిపారు. మాథ్స్ టీచర్స్ శ్రీనివాసరావు, లక్ష్మణరావు, యశోదర, నరసింహారావు,నిర్మల, నాగలక్ష్మి పాల్గొన్నారు.

గణనాథుల ఊరేగింపు

విశాలాంధ్ర-వినుకొండ: విశ్వ సాయి జూనియర్ కళాశాలలో వినాయక ఊరేగింపు కార్య క్రమం వైభవంగా జరిగింది. విద్యార్థినిలు కోలాటం నృత్యాలతో, భజనలతో ఊరేగింపు మహోత్సవాన్ని చక్కగా నిర్వహించారు. అనంతరం లాయర్స్ స్ట్రీట్ నందు గల విశ్వ సాయి జూనియర్ కాలేజ్ క్యాంపస్ నందు గల వినాయకుడు ఊరేగింపు నృత్యాలతో, భజనలతో కోలాహలంగా జరిగింది. కళాశాలలో వరసిద్ధి వినాయకుని లడ్డూలను వేలం పాట వేయగా బూదాటి రమేష్ 15వేల రూపాయలతో కైవసం చేసుకున్నారు. ఈ ఉత్సవాల ద్వారా విద్యార్థులకు చదువుతోపాటు ఎన్నో విషయాలు తెలుసుకునేందుకు అవకాశం కలిగిందని కళాశాల డైరెక్టర్ డాక్టర్ యడవల్లి శ్రీనివాస్ శర్మ, ప్రిన్సిపాల్ శ్రీవల్లి, పావనీయులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, అధ్యాపకులు, కార్యాలయ సిబ్బంది, పుర ప్రముఖులు పాల్గొన్నారు.

మొక్కులు తీర్చుకున్న మహిళ భక్తులు

విశాలాంధ్ర-వినుకొండ: అంకాలమ్మ పోలేరమ్మలకు పొంగళ్లు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. వినాయక చవితి 15వ వార్షికోత్సవంలో భాగంగా బొజ్జ గణపయ్యకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శుక్రవారం రాధాకృష్ణ బృందంతో కోలాటం ప్రత్యేక ఆకర్షణగా నిలిచిందని కమిటీ సభ్యులు తెలిపారు. మహిళా భక్తులతో పెద్ద ఎత్తున అంకాలమ్మ పోలేరమ్మలకు పొంగళ్లు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. పొంగళ్ల సమర్పణలో భాగంగా మహిళ భక్తులు గ్రామంలో ఊరేగింపు నిర్వహిస్తు ఆలయాలకు చేరుకున్నారు. పొంగళ్ళు సమర్పించిన మహిళ భక్తులకు టిడిపి యువ నాయకులు యూనిట్ ఇన్చార్జి ఎస్.కె జానీ చీరలు అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కాలింగ శ్రీనివాసరావు, ముప్పూరి చౌడమ్మ, బొంకూరి రోశయ్య, పారెళ్ళ మల్లికార్జున రావు, బొంకూరి కోటేశ్వరరావు, జీడిమల్ల శ్రీనివాసరావు ఫ్రెండ్స్ యూత్ గణేష్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనంపై కలెక్టర్ అసంతృప్తి

విశాలాంధ్ర - కారంపూడి : స్థానిక బ్రహ్మనాయుడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనంపై కలెక్టర్ పి.అరుణ్‌బాబు అసంతృప్తి వ్యక్తం చేశారు. శుక్రవారం కారంపూడిలో పర్యటించిన ఆయన పాఠశాలను తనిఖీ చేశారు. విద్యార్థుల వివరాలను హెచ్‌ఎం అనంత శివను అడిగి తెలుసుకున్నారు. 605 మంది విద్యార్థులు ఉన్న పాఠశాలకు 412 మంది మాత్రమే హాజరు అవ్వడాన్ని చూసి ఆయన విస్తుపోయారు. పాఠశాలకు విద్యార్థులు ఎందుకు రావడం లేదని హెచ్‌ఎంను అడగగా సమాధానం చెప్పలేకపోయారు. 412 మందికి గాను 291 మంది మాత్రమే బడిలో భోజనం చేస్తున్నారని కలెక్టర్ గుర్తించారు. హెచ్‌ఎంపై వచ్చిన పలు ఆరోపణలపై విచారణ చేసి నివేదికను అందించాలని గురజాల డివిఈవో గబ్రునాయక్‌ను ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించారు. రోగుల వివరాలను ఆన్‌లైన్‌లో తప్పని సరిగా నమోదు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ప్రసాద్, ఎంపిడివో జి.శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

బాధితులకు ఇన్నర్ వీల్ క్లబ్ విరాళం

విశాలాంధ్ర-చిలకలూరిపేట: ఇన్నర్ వీల్ క్లబ్ ఆఫ్ చిలకలూరిపేట ఆధ్వర్యంలో తుఫాను వరదభాధి తుల సహాయార్థం సీఎం రిలీఫ్ ఫండ్ కి గాను ఒక లక్ష రూపాయలు చెక్కుని పంచాయితీ రాజ్ చీఫ్ కమిషనర్ కలెక్టర్ కృష్ణతేజకు అందించామని క్లబ్ ప్రెసిడెంట్ గట్టు సరోజిని శుక్రవారం ఒక ప్రకటనలో తెలియచేశారు. ఈ కార్యక్రమానికి ఇన్నర్ వీల్ సభ్యులు, మంగళగిరి నుండి స్వర్గీయ గోలి గోపాలరావు కుటుంబ సభ్యులు ఆర్థిక సహాయం అందచేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్నర్‌వీల్ సభ్యులు విజయలక్ష్మి, పార్సం విజయలక్ష్మి, గోలి గోపాలరావు కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

బాధితులకు బ్లూబెల్స్ విరాళం

విశాలాంధ్ర-పెదకూరపాడు: వరద బాధితుల సహాయార్థం సీఎం రిలీఫ్ ఫండ్‌కు రూ.75వేల రూపాయల చెక్కును పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ అందజేసినట్టు అచ్చంపేట మండల కేంద్రంలోని బ్లూ బెల్స్ స్కూల్ యాజమాన్యం తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రవీణ్ మాట్లాడుతూ విజయవాడ వరదలకు నష్టపోయిన ప్రజలకు ఆదుకునేందుకు దాతలు ముందుకు రావాలని నియోజకవర్గ ప్రజలకు పిలుపునిచ్చారు. అచ్చంపేట మండల టిడిపి నాయకులు గంధం కోటేశ్వరరావు, నందిగామ ఆశీర్వాదం, లక్ష్మీనారాయణ, నాగలక్ష్మి, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు సరకులు అందజేత

విశాలాంధ్ర-చిలకలూరిపేట: నిరంతర సేవా కార్యక్రమంలో భాగంగా ఇటీవల సంభవించిన వరదల నేపథ్యంలో వరద బాధితులకు చేయూతను అందించేందుకు రోటరీ క్లబ్ ఆఫ్ చిలకలూరిపేట నుండి నిత్యావసర వస్తువులు శుక్రవారం పంపించారు. ముంపునకు గురైన బొబ్బర్లంక, పెనుమూడి, పల్లెపాలెం, చింతమోటు గ్రామాలలో " రోటరీ ఆపద్బంధు" పథకం ద్వారా సభ్యుల సహాయ సహకారములతో రూ.1.35 లక్షల విలువగల నిత్యావసర సరుకులు సేకరించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ మాజీ అధ్యక్షులు తొట్టెంపూడి వెంకటేశ్వరరావు, తోటకూర వెంకటనారాయణ, గల్లా సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

వెంకటేశ్వర్లు జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-శావల్యాపురం: టీడీపీ బీసీసెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి, బొందిలిపాలెం మాజీ సర్పంచ్ బత్తుల వెంకటేశ్వర్లు జన్మదిన వేడుకలను వినుకొండ లోని టీడీపీ కార్యాలయంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లిఖార్జునరావు పాల్గొని ఒత్తుల వెంకటేశ్వర్లుతో కేకును కట్ చేయించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బత్తుల వెంకటేశ్వర్లను ఘనంగా సత్కరించారు. టీడీపీ మండలాధ్యక్షులు గుంటూరు సాంబశివరావు, మాజీ మండలాధ్యక్షులు గడిపూడి విశ్వనాథం, యరమాసు కోటేశ్వరరావు, గోరంట్ల హనుమంతరావు, గద్దె వీరమస్తాన్ రావు, మండల ఉపాధ్యక్షులు గోనుగుంట్ల వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

కస్తూర్బా పాఠశాలలో విచారణ

విశాలాంధ్ర-రెంటచింతల: మిట్టగుడిపాడు కస్తూర్బా బాలికల పాఠశాల వసతిగృహంలో నిద్రిస్తున్న విద్యార్థినులను ఇటీవల ఎలుక కరిచిన ఘటనపై శుక్రవారం గురజాల ఆర్డీఓ రమాకాంతరెడ్డి విచారణ జరిపారు. ఘటన జరిగిన వెంటనే వీఆర్వో వెంకటేశ్వర్లు ఫిర్యాదు మేరకు తహశీల్దార్ కరుణకుమార్ జిల్లా కలెక్టరుకు నివేదిక పంపారు. తక్షణమే విచారణ జరిపాలని ఆర్డీఓను ఆదేశించటంతో శుక్రవారం తనిఖీలు చేపట్టారు. మిట్టగుడిపాడు పొలిమేరలో వాగు ఒడ్డున చుట్టూ పొలాల మధ్యలో పాఠశాల భవనాలు నిర్మించారు. ఖాళీ ప్రదేశం నుండి ఎలుకలు వచ్చి నిద్రిస్తున్న 14 మంది బాలికలను కరిచినట్లు విచారణలో తేలింది. వెంటనే స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చిన్నారులకు వైద్యసేవలు అందించారు. ఆర్డీఓ రమాకాంతరెడ్డి కస్తూర్బా ప్రిన్సిపాల్ రాజకుమారిని, విద్యార్థినులను విచారించారు. భవిష్యత్తులో బాలికలకు ఇబ్బందులు లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆర్డీఓ ఆదేశించారు. వీరి వెంట తహశీల్దార్ కరుణకుమార్, ఎంఈఓ శివ నాగమల్లేశ్వరరావు విద్యాశాఖ, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

అధికారం దక్కలేదనే అక్కసుతోనే జగన్ భారీ కుట్రకు బరితెగింపు

విశాలాంధ్ర-మాచర్ల : అధికారం దక్కలేదనే అక్కసుతోనే వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రజలపై కక్షగట్టి బోట్లను వదిలి ప్రకాశం బ్యారేజ్ డ్యామేజ్‌కి కుట్రపన్నాడని మాచర్ల మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ యాగంటి మల్లికార్జున రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీ కార్యాలయంలో గురువారం ఆయన మాట్లాడుతూ వృద్ధాప్య వయసులో కూడా తన ప్రాణాన్ని సైతం లెక్కచేయకుండా ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారగణంతో వరద బాధితులను ఆదుకుంటున్నారన్నారు. లక్షలాది మందిని జల సమాధి చేసేం దుకు 50 టన్నుల బరువైన 3 బోట్లను వరద నీటిలో వదిలి బ్యారేజిని కూల్చేందుకు కుట్రపన్నిన జగన్ ఆలోచన దుర్మార్గం అన్నారు. మచ్చలేని చంద్రబాబుపై బురదజల్లేందుకు జగన్ ఎన్ని ప్రయత్నాలు చేసినా ప్రజలు నమ్మరన్నారు. అప్పటి చంద్రబాబు ప్రభుత్వంలో బుడ మేరు కాలువ మరమ్మతులకు కోట్లాది రూపాయల నిధులు కేటా యిస్తే, ఆ టెండర్లను జగన్ ఎందు కు రద్దు చేశాడో సమాధానం చెప్పాలన్నారు. భారీ వరద ఉధృతికి కారణం బుడమేరు కాలువ పూడికతీత పనులు చేపట్టకపోవడమేనని, అది జగన్ తప్పిదమేనన్నారు. ఉద్దేశపూర్వకంగానే బోట్లను వరదనీటిలో వదిలారని అధికారుల విచారణలో తేటతెల్లమైందన్నారు.

అలసత్వం వహిస్తే సహించం: ఎమ్మార్వో

విశాలాంధ్ర-మాచర్ల: సేవలందించడంలో సచివాలయ ఉద్యోగులు అలసత్వం వహిస్తే సహించేది లేదని మండ ల రెవెన్యూ అధికారి షేక్ జియా ఉల్ హక్ హెచ్చరించారు. శుక్రవారం మండల పరిధిలోని ఖమ్మంపాడు సచివాలయాన్ని ఆయన తనిఖీ చేశారు. సచివాలయ ఉద్యోగులు సమయపాలన పాటించాల న్నారు. నిబంధనలకు లోబడి ఉద్యోగ బాధ్యతలు నిర్వహించాలన్నారు. కొత్త ప్రభుత్వ గైడెన్స్ ప్రకారం ఎప్పటికప్పుడు అప్డేట్ అవుతూ, సచివాలయంలో సిబ్బంది నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందించాలన్నారు. కార్యక్రమంలో రెవిన్యూ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

ఆరోగ్యానికి పునాది పోషకాహారమే

విశాలాంధ్ర-దాచేపల్లి: మనిషి ఆరోగ్యానికి పోషకాహారమే పునాదని ఐసీడీఎస్ ప్రాజెక్టు దాచేపల్లి సెక్టార్ పర్యవేక్షకురాలు శ్రీలక్ష్మి చెప్పారు. మిషన్ శక్తితో పాటు పోషకాహార మాసోత్సవంలో భాగంగా శుక్రవారం స్థానిక మునగా వారి బజారులో ఉన్న అంగన్వాడీ కేంద్రంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సభకు ఆ కేంద్రం కార్యకర్త బిళ్ల నాగేంద్రం అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన శ్రీలక్ష్మి మాట్లాడుతూ బాల్య వివాహాలను అరికట్టడానికి తల్లిదండ్రులు కూడా సహకరించాలని కోరారు. గర్భిణీలు, బాలింతలు మంచి పౌష్టికాహారాన్ని తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పీహెచ్‌సీ పర్యవేక్షకులు లక్ష్మయ్య, సరస్వతి, ఏఎన్‌ఎం సౌజన్య, అంగన్వాడీ కేంద్రాల కార్యకర్తలు పద్మ, కమాల్ బీ, నాగలక్ష్మి, మల్లీశ్వరితో పాటు కేంద్రం పరిధిలో మహిళలు, కిశోర బాలికలు పాల్గొన్నారు.

కొండవీడు ఘాట్ రోడ్డు పరిశీలన

విశాలాంధ్ర-యడ్లపాడు: చారిత్రాత్మక కొండవీడు కోట ఘాట్ రోడ్ మరమ్మతు పనులను పల్నాడు జిల్లా అటవీశాఖ అధికారి ఎన్.రామచంద్రరావు శుక్రవారం పరిశీలించారు. కొండవీడు ఘాట్ రోడ్డు వెంబడి విరిగిపడిన కొండచరియలు ఆర్అండ్‌బీ శాఖ సమన్వయంతో అటవీశాఖ తొలగిస్తున్నట్లు డీఎఫ్‌వో తెలిపారు. క్షేత్ర పరిశీలనలో రాజు, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్, కొండవీడు, వెంకటేశ్వరరావు, అసిస్టెంట్ బీట్ ఆఫీసర్ కొండవీడు, కొండవీడు నగరవనం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

త్రోబాల్ పోటీలకు వినయ్‌కుమార్ ఎంపిక

విశాలాంధ్ర-శావల్యాపురం: జాతీయ పోటీలకు కారుమంచి గ్రామానికి చెందిన మల్లపరువు వినయకుమార్ ఎంపికైనట్లు పల్నాడు జిల్లా త్రోబాల్ సంఘం కార్యదర్శి యం.కిషోర్ కుమార్ తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ 1వ తేదీన నరసరావుపేట ఢిల్లీ ఇంటర్నేషనల్ స్కూల్ నందు జరిగిన 18వ అండర్-19 బాల బాలికల రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొని మంచి ప్రతిభ కనపరచి సెప్టెంబర్ 26, 27, 28, 29వ తేదీలలో తమిళనాడు రాష్ట్రంలోని చంగల్ పట్టులో జరిగే జాతీయ త్రోబాల్ పోటీలలో మల్లపరువు వినయకుమార్ పాల్గొంటారని అన్నారు. మల్లపరువు వినయకుమార్ ప్రోత్సహించిన తల్లిదండ్రులను గ్రామస్తులు అభినందించారు.

హిందీ దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-యడ్లపాడు : మండలంలోని లింగరావుపాలెం గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం హిందీ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. దేశ సమైక్యతకు హిందీ భాష దోహదపడుతుందని పలువురు వక్తలు పేర్కొన్నారు. విద్యార్థులు హిందీ దివస్ అక్షరాల ఆకారంలో కూర్చోవటం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఏచూరి మృతి కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటు

నివాళులర్పించిన వామ పక్షనేతలు

విశాలాంధ్ర–పెనుగంచిప్రోలు :భారతదేశంలో కమ్యూనిస్టుల ఉద్యమానికి ప్రజాతంత్ర ఉద్యమాలకు కామ్రేడ్ సీతారాం ఏచూరి మృతి తీరని లోటు కమ్యూనిస్టు ఉద్యమ ముద్దుబిడ్డ కామ్రేడ్ సీతారాం ఏచూరి మృతి కమ్యూనిస్టు, ఉద్యమాలకు తీరనిలోటని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, వలం కొండ, బ్రాహ్మం, మాజీ ఎంపీపీ సీపీఐ నాయకులు పొన్నం నరసింహారావు, సీపీఎం నాయకులు, దార నాగేశ్వరరావు అన్నారు. సీఐటీయూ నాయకులు గోపి సుందరయ్య కృష్ణ, సీపీఎం పార్టీ జాతీయ కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి సంతాప సభ నిర్వహించడం జరిగింది. ఆయన చిత్రపటానికి పూలమాలేసి నివాళులర్పించారు.

నిడుమోలు ఎస్టీ కాలనీ పరిశీలించిన వర్ల కుమార్

విశాలాంధ్ర– కూచిపూడి : భారీ వర్షాలతో ఎవరు ఊహించలేని విధంగా నష్టాలు సంభవించినాయని నష్టపోయిన బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని పామర్రు నియోజకవర్గ శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా భరోసా కల్పించారు. ఆయన నాయకులు, అధికారులతో కలిసి శుక్రవారం మొవ్వ మండలం నిడమోలు లోనిగిరిజన (ఎస్ టి) కాలనీ లో ముంపు పాలైన గృహాలను పరిశీలించి ఆయా కుటుంబాలను పరామర్శించి ఓదార్చరు. ఆ కాలనీలో 17 కుటుంబాలకు చెందిన ఇండ్లలో నీరు చేరిందని దీనికి కారణమైన పాటి మట్టి గుంటనుసైతం పరిశీలించారు. అదేవిధంగా వర్షాల టైములో నీటిలో ముంపు పాలైన రహదారులను సైతం పరిశీలించి ప్రభుత్వం తరపున సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం అధ్యక్షుడు లింగమనేని రామలింగేశ్వరరావు, కృష్ణాజిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు నన్నపనేని వీరేంద్ర, సర్పంచ్ కొమరగిరి అంజలి,ఉప సర్పంచ్ డొక్కు మురళి, నాయకులు జొన్నలగడ్డ రాజేంద్రప్రసాద్, జొన్నలగడ్డ రవి, వీఆర్వో మత్రివాడ నవీన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మీపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని అభివృద్ధి చేయండి

విశాలాంధ్ర-కృత్తివెన్ను: శిథిలావస్థకు చేరిన లక్ష్మీపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తక్షణం రిపేర్లు చేయించాలని బందర్ ఎంపీ బాలశౌరికి లక్ష్మీపురం యువకులు విజ్ఞప్తి చేశారు. జనసేన రాష్ట్ర కార్యాలయం వద్ద బాలశౌరి నిర్వహించిన జనవాణి కార్యక్రమంలో గురువారం పాల్గొన్న యువకులు ఈ విజ్ఞప్తి చేశారు. అయితే ప్రాథమిక సౌకర్యాలు లేక రోగులు ఇబ్బందు లను పడుతున్నారని ఎంపీకి వివరించారు. తక్షణం సమస్యపై స్పందించిన ఎంపీ రూ. 40 లక్షల ఎంపీ నిధులను గ్రాండ్ చేసినట్లు యువకులు శుక్ర వారం తెలిపారు. యుద్ధ ప్రాతిపదికన అంచనాలను తయారు చేయించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని అభివృద్ధి పరచాలని ఎంపీ అధికారిక చూసినట్లుగా ఆ ప్రాంతంలో పేర్కొన్నారు. తమ గ్రామ సమస్యపై వెంటనే స్పందించిన ఎంపీ గారికి యువకులు ధన్యవాదాలు తెలిపారు. లక్ష్మీపురం గ్రామ ఉపసర్పంచ్ చామన గంగాజలం, చిలంకుర్తి శివకృష్ణ, జనసేన నాయకులు ఇంటి కిరణ్, కొప్పర్తి శివ నాగరాజు పాల్గొన్నారు.

సీతారాం ఏచూరికి ఘన నివాళులు

విశాలాంధ్ర-కూచిపూడి : ప్రముఖ రాజకీయ వేత్త, భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్) అఖిల భారత ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి (72) మృతితో భారతదేశం గొప్ప పార్లమెంటేరియన్‌ను కోల్పోయిందని సీపీఐ నేతలు నివాళులర్పించారు. మొవ్వ మండలం కూచిపూడి, పెదపూడి సెంటర్లో గల చలసాని కాంచనరావు సీపీఐ కార్యాలయంలో శుక్రవారం ఆ పార్టీ నేతలు ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి లాల్ సలాం అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వామపక్షాల భావాలు కలిగిన సీతారాం ఎర్రజెండా నీడన పంచాలం చెలుగా ఎదిగి జాతీయ ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతూ మృతి చెందడం వామ పక్షా లకు తీరనిలోటని పేర్కొంటూ నివాళులర్పించారు. కార్యక్రమంలో పామర్రు నియోజకవర్గ సీపీఐ సమితి కార్యదర్శి చెరుకు శ్రీనివాసరావు, సహాయ కార్యదర్శులు కోసూరు వెంకట అప్పారావు, చందోలు నాగేశ్వరరావు, పామర్రు నియోజకవర్గ ప్రత్యేక ఆహ్వానితులుకోదాటి నారా యణరావు, కూచిపూడి శాఖ కార్యదర్శి కొండా నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. అలాగే సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో నిడుమోలు శాఖ పర్యవేక్షణలో సంతాప సభ నిర్వహించారు.

నిబద్ధత నాయకుడు ఏచూరి

సీపీఐ కార్యదర్శి పెద్దు వాసుదేవరావు

విశాలాంధ్ర- గన్నవరం : నిబద్ధత గల నాయకుడు సీతారాం. ఏచూరి అని సీపీఐ కార్యదర్శి పెద్దు వాసుదేవరావు అన్నారు.శుక్రవారం. గన్నవరం సీపీఐ కార్యాలయంలో కామ్రేడ్ సీతారాం ఏచూరి సంతాప కార్యక్రమం నిర్వహించారు. వాసుదేవరావు మాట్లాడుతూ కమ్యూనిస్టు యోధుడు ఏచూరి అన్నారు ఆయన మరణము మన దేశం లో కమ్యూనిస్టు అభిమానులకు కార్మికు లకు శ్రమ జీవులకు కమ్యూనిస్టు పార్టీలకు తీరని లోటు అన్నారు. సీనియర్ కామ్రేడ్ పెద్దు వెంకటరత్నం మాట్లాడుతూ భారత దేశం ఆదర్శ మూర్తి సమ సమాజ వ్యవస్థ కోసం పాటు పడే నిబద్ద గలా కమ్యూనిస్టుని కోల్పోయిం దన్నారు. విద్యార్థి దశ నుండి జాతీయ ప్రధాన కార్యదర్శిగా సీతారాం ఏచూరి అన్నారు ప్రజాస్వామ్య పరిరక్షణకు కమ్యూనిస్టు ఆశయాల సాధనకు నిరంతరం పని చేసిన సీతారాం ఏచూరి అన్నారు. రాజ్యసభ సభ్యుడిగా 12 పని చేసిన ఏచూరి తొలుత చిత్రపటానికి పూల మాలలు వేసి జోహార్లు అర్పించారు. రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ముక్కామల ఉమామహేశ్వరవు, సీపీఐ గన్నవరం పట్టణ కార్యదర్శి కాట్రగడ్డ రామచంద్ర జోషి, రమేష్, శంకర రావు, సూరిబాబు, శ్రీను, చాంగంటి పాటి భవాని ప్రసాద్, అశోక్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

వరద బాధితులకు నిత్యావసరాల పంపిణీ

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర కార్యవర్గం (పీఓడబ్ల్యూ) అధ్వర్యంలో శుక్రవారం గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్ లో వరద బాధితులకు నిత్యావసర సరుకులు, దుస్తుల పంపిణీ చేశారు. గాంధీనగర్ ప్రెస్ క్లబ్బు నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు. రాష్ట్ర క్యావర్గం అధ్వర్యంలో దాదాపు రూ 6 లక్షల విలువగల సరుకులు (బియ్యం 15 కేజీలు, కంది పప్పు, కేజి నూనె, ఒక కేజి గోధుకు పిండి, గోధుమరవ్వ, ఉప్మారవ్వ, చక్కెర, పసుపు, కారం, పోపు గింజలు కొబ్బరి నూనె, 2 రకాలు సబ్బులు, దువ్వెన, బిస్కెట్‌పాకెట్, విస్పర్ పాకెట్/దుప్పటి, కంగువ,) వంటి మొత్తం 25 రకాలు పంపిణీ చేశారు.పీఓడబ్ల్యూ రాష్ట్ర ఆక్యక్ష కార్యదర్శులు ఎస్. విష్ణు, బి.పద్మ, రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. రమా సుందరి, భారతి, మంజుల, సుశీల, ఎల్.రమ, అమ్మజీ, సాహస, శ్రావణి, మణి, ఆదిలక్ష్మి, విమల, గంగా భవానీ, దుర్గ, పి. పద్మ తదితరుల ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల కురిసిన భారీవర్షాలు, వరదలతో విజయవాడ తీవ్రంగా నష్టానికి గురయింది. బాధితులను గుర్తించి రాజరాజేశ్వరపేట, భవానీ నగర్, ఊర్మిళ నగర్, కండ్రికి, సుందరయ్య నగర్ దాధితులకు ముందుగా 330 మందికి టోకెన్లు పంపిణీ చేసి వారికి అందజేయ డం జరిగిందన్నారు. బాధితులకు ప్రభుత్వం కుడా పెద్ద ఎత్తున సహాయం చేయాలని రాష్ట్ర కార్యవర్గం విజ్ఞప్తి చేసింది. కార్యక్రమంలో పిడిఎస్ యు రాష్ట్ర అధ్యక్షులు -రాజశేఖర్, సునీల్, మానస, సాగరాజు, ఎఐకెఎమ్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు వి.మాధవ రావు, మేరల ప్రసాద్, నాగరాజు, నరసింహులు, ఎమ్.ఏసు, సిఎస్. సాగర్, చిట్టిపాటి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

కోళ్లు, మేకల దొంగల అరెస్టు

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: పలు ప్రాంతాల్లో మేకలు, కోళ్లను దొంగిలిస్తున్న ముఠాను విస్సన్నపేట పోలీసులు అరెస్టు చేశారు. తిరువూరు సీఐ గిరిబాబు తెలిపిన వివరాల ప్రకారం ఎ.కొండూరు మండలం కంభంపాడు గ్రామానికి చెందిన షేక్ సుభాని, తిరువూరుకు చెందిన షేక్ హర్షద్, విస్సన్నపేటకు చెందిన షేక్ సుభాని అనే యువకులు ఒక ముఠాగా గత కొంతకాలంగా పలు ప్రాంతాల్లో సంచరిస్తూ కోళ్లు, మేకలను దొంగిలిస్తున్నారన్నారు. విస్సన్నపేట పోలీసులు వారిని గుర్తించి, అరెస్టు చేసి, నిందితుల నుంచి రూ.1.80వేల నగదు, ఆరు కోళ్లు, ఆరు మేకలు, ఒక ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. ముఠా సభ్యులను గుర్తించటంలో చాకచక్యంగా వ్యవహరించిన విస్సన్నపేట ఎస్ఐ రామకృష్ణ, సిబ్బందిని ఆయన అభినందించారు.

విశ్రాంత ప్రిన్సిపాల్ సాంబశివరావుకు జాతీయ పురస్కారం

విశాలాంధ్ర - చల్లపల్లి : చల్లపల్లి రాజా కళాశాల విశ్రాంత ప్రిన్సిపాల్ టి.సాంబశివరావు మాస్టారు డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ జాతీయ స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం అందుకున్నారు. హైదరాబాద్ బాగ్ లింగంపల్లి లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన పురస్కార ప్రదానోత్సవ కార్యక్రమంలో అతిథుల చేతులమీదుగా సాంబశివరావు మాస్టారు పురస్కారం స్వీకరించారు. సర్వేజనా సుఖినోభవంతు సంస్థ వ్యవస్థాపకులు లయన్ ఇ.ఎస్.సూర్యనారాయణ మాస్టారు, ప్రధాన కార్యదర్శి ఇ.సూర్య తేజ శుభ్రాంత్ లు సాంబశివరావు మాస్టారును పురస్కారానికి ఎంపిక చేశారు. విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ డా.జి.చంద్రయ్య, లయన్ పి.ఉమా శంకర రెడ్డి, వెంకటాచారి ల చేతులమీదుగా పురస్కారాన్ని అందుకున్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత

విశాలాంధ్ర-నందిగామ: కనివిని ఎరుగని వర్షం ప్రభావంతో భారీ వరదలతో ఏపీలో అనేక గ్రామాలు జలమయం అయ్యాయని నంది గామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు. శుక్రవారం కాకానీ నగర్‌లో సీఎం రిలీఫ్ ఫండ్‌కు చెక్కులు, బాధితులకు విరాళాలను ఎమ్మెల్యే సౌమ్య అందజేసారు. మైలవరం శాసనసభ్యులు, నందిగామ కమ్మ సంఘం గౌరవ అధ్యక్షులు శ్రీవసంత కృష్ణ ప్రసాదు వారి సూచనలు, సలహాల మేరకు వరద బాధితులకు చేయూత వరద బాధితుల కోసం కమ్మ సంఘం రూ.2లక్షల ప్రకటించి విరాళాన్ని సీఎం రిలీఫ్ ఫండ్‌కు ఇచ్చేందుకు కమిటీ సభ్యులుకామసాని సత్యవతి, వాసిరెడ్డి సత్యన్నారాయణ ప్రసాద్, ఉప్పుటూరి వాసుదేవరావు, పాలేటి సతీష్ శుక్రవారం కాకానీ నగర్ కార్యాలయంలో ఎమ్మెల్యే సౌమ్యకు అందజేసారు. నందిగామ వాస్తవ్యులు చిరుమామిళ్ళ అచ్చుమాంబ ఒక వెయ్యి రూపాయలను వరదబాధితులకు సాయం అందజేసారు.

వరద బాధితులకు సరకులు పంపిణీ

విశాలాంధ్ర–పెనుగంచిప్రోలు : పెనుగంచిప్రోలు మండలంలోని ముచ్చింతాల గ్రామంలో శుక్రవారం వరద బాధితులకు ప్రభుత్వం అందజేసిన నిత్యవసర సరుకులను అధికారులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ జక్కులూరి రాంబాబు, మాజీ ఎంపీపీ, సీపీఐ నాయకులు పొన్నం నరసింహారావు, పద్మాల వెంకటేశ్వరరావు, టీడీపీ నాయకులు నలజాల రాము, రామారావు, వీఆర్వో వెంకాయమ్మ, ఎస్సీ సెల్ నాయకులు. గుజ్జర్లపూడి. వడ్డీ కాసులు తదితరులు పాల్గొన్నారు.

షూటర్ అక్షయి దాయంకు అభినందనలు

విశాలాంధ్ర-విజయవాడ స్పోర్ట్స్: రైఫిల్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో నిర్వహించిన 24 వ ఆంధ్ర ప్రదేశ్ షూటింగ్ ఛాంపియన్షిప్ పోటీలలో ఎస్ ఆర్ ఆర్ కళాశాల ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న షూటర్ అక్షయి దాయం 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ పీప్ సైట్ ఈవెంట్లో ఒక బంగారు పతకం మరియు మూడు రజత పతకాలు సాధించినదుకుగాను ఎస్ ఆర్ కాలేజీ తడిగడప బ్రాంచ్ ప్రిన్సిపల్ ఎమ్ అశోక్ రెడ్డి హర్షం వ్యక్తం చేసారు. అక్షయి స్థానిక తడిగడపలోని యల్.వి గార్డెన్స్ నందు గల ది ఇండియన్ అకాడమీ ఆఫ్ షూటింగ్ స్పోర్ట్స్ రైఫిల్ షూటింగ్ అకాడమీ నందు అకాడమీ డైరెక్టర్ మరియు చీఫ్ కోచ్ నాగిరెడ్డి సుబ్రహ్మణ్యేశ్వర రావ్ దగ్గర సాధన చేస్తున్నాడు. అక్షయి పతకాలు సాధించటం పట్ల ఎస్ ఆర్ కాలేజ్ విద్యాసంస్థల డైరెక్టర్ ఎ. సంతోష్ రెడ్డి, ఎ.పి జి. యమ్ రాజేంద్ర ప్రసాద్, విజయవాడ జోనల్ ఇంచార్జి కృష్ణరావ్ కాలేజీ ప్రిన్సిపాల్ యం. అశోక్ రెడ్డి స్టాఫ్ అభినందనలు తెలియజేసారు.

వరద బాధిత కుటుంబానికి చెక్కు అందజేత

విశాలాంధ్ర-కంచికచర్ల: కంచికచర్ల మండలం గొట్టిముక్కల గ్రామంలో ఇటీవల వరదల సమయంలో వరదల్లో కొట్టుకుపోయి మృతి చెందిన గాలి సత్యనారాయణ కుటుంబ సభ్యులకు నందిగామ నియోజకవర్గ శాసన సభ్యురాలు శ్రీమతి తంగిరాల సౌమ్య ఐదు లక్షల రూ.ల చెక్కు అందజేశారు. రెవెన్యూ అధికారులు, మండల పార్టీ నాయకులు కోగంటిబాబు, గొట్టుముక్కల గ్రామ టీడీపీ నాయకులు సర్పంచ్ తుళ్లిమల్లి రాజకుమార్, ఉప సర్పంచ్ గోగినేని అమర్నాథ్, బండి వెంకట్రావు, గొర్రెపాటి జాషువా, నెట్టెం ప్రభాకర్,బండ్ల మూడి రాజకుమార్, తదితర దేశం నేతలు పాల్గొన్నారు.

కార్మిక-కర్షక పోరాటాల మార్గదర్శి ఏచూరి

విశాలాంధ్ర-వీరులపాడు: సీతారాం ఏచూరి మరణం భారత రాజకీయాలకు తీరని లోటని వీరులపాడు మండల సీపీఐ పార్టీ సీనియర్ నాయకులు వట్టికొండ్ చంద్రమోహన్ పేర్కొన్నారు. వామపక్షాలకు సీతారాం ఏచూరి మార్గదర్శి అని తెలిపారు. సమర్ధవంతమైన పార్లమెంటే రియన్‌గా సీతారాం ఏచూరి గుర్తింపు తెచ్చుకున్నారని, కార్మిక-కర్షక పోరాటాల మార్గదర్శి, వామపక్ష, లౌకిక, ప్రజాతంత్ర శక్తుల సమన్వయ రథ సారధి సీతారాం ఏచూరి అని వట్టికొండ అన్నారు. ఈ సందర్భంగా ఏచూరి కుటుంబ సభ్యులకు, ఆయన అనుచరులకు మండల సీపీఐ పార్టీ తరుపున వట్టికొండ తన సంతాపం తెలియజేశారు.

మైనార్టీ ప్రముఖులు మాజీ వక్ఫ్ బోర్డు సభ్యులు మహమ్మద్ ఇక్బాల్ బాషా మృతి

విశాలాంధ్ర-గుడివాడ : గుడివాడ పట్టణంలోని మైనార్టీ పెద్దలు, వక్ఫ్ బోర్డు మాజీ సభ్యులు, గుడివాడ షాదీ ఖానా కమిటీ మాజీ అధ్యక్షులు మహమ్మద్ ఇక్బాల్ బాషా (65) మృతి చెందారు. గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో ఉన్న ఆయన స్థానిక పెద్దవీధిలోని ఆయన స్వగృహంలో గురువారం అర్ధరాత్రి మృతి చెందారు. ఆయన కుమారుడు మహమ్మద్ ఖాసిం (అబూ) రాజకీయ నాయకుడు కావడంతో, ఇక్బాల్ బాషా భౌతిక కాయానికి గుడివాడలోని మైనార్టీ సంఘాల పెద్దలు, పలు రాజకీయ పార్టీల నేతలు నివాళులర్పించి కుటుంబ సభ్యులకు సంతాపం తెలియజేశారు.

వరద బాధితులకు పంపిణీ కొనసాగించాలి : సీపీఐ

విశాలాంధ్ర - విజయవాడ వన్ టౌన్ : ప్రభుత్వం వరద బాధితులకు ఆహారం పంపిణీ కొనసాగించాలని సీపీఐ నాయకులు కె.వి.భాస్కరరావు డిమాండ్ చేశారు. సీపీఐ 58 డివిజన్ ఆధ్వర్యంలో శాంతి నగర్ ప్రాంతం వద్ద సుమారు వెయ్యి మందికి అక్షయ పాత్ర వారు యలమంచిలి రమణ సౌజన్యంతో అన్నార్తులకు ఆకలి తీరుస్తుంది. ఈ సందర్భంగా నగర కార్యదర్శి వర్గసభ్యుడు కె.వీ భాస్కరరావు మాట్లాడుతూ గత 5 ఐదు రోజుల నుండి ఈ ప్రాంతాలలో వరద బాధితులకి రోజు భోజనాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రభుత్వం బాధితులకు భోజనం అందించడం లేద న్నారు. ఇక్కడ బాధితులు ఇంకా కొలు కోలేదని, సర్వస్వం కోల్పోయారని, తిరిగి భోజన సాయం అందించాలని డిమాండ్ చేశారు.అలాగే ఎన్యుమ రేషన్ పారదర్శకంగా జరగడంలేదని బాధితులు మొరపెట్టుకుంటున్నారు. సక్రమంగా జరిగేలా ప్రతి బాధితుడికి న్యాయం జరిగేలా చూడాలన్నారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు కంది ఆదినారాయణ, యం గురునాథం రఫీ, సీహెచ్ గురవయ్య కన్నమ్మ, సత్యవతి పాల్గొన్నారు.

సీతారాం ఏచూరికి కళా సంస్థలు నివాళులు

విశాలాంధ్ర విజయవాడ కల్చరల్ : సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మృతి పార్టీకి తీరని లోటని పలు కళా సంస్థల ప్రతినిధులు తెలిపారు. తెలుగు కళావాహిని, జి ఆర్ కె పోలవరపు సాంస్కృతిక సమితి, శ్రీ కళాభారతి, ఎక్సరే సాహితీ సాంస్కృతిక సేవా సంస్థలు శుక్రవారం సాయంత్రం గాంధీనగరం లోని కౌతా కళా సంస్థల గదిలో ఆయన చిత్రపటానికి పూలదండలు వేసి అంజలి ఘటించారు. గోళ్ళ నారా యణరావు, చింతకాయల చిట్టిబాబు, శింగంశెట్టి చంద్ర శేఖర్, డేవిడ్ రాజు, బోడి ఆంజనేయరాజు, బివి వీరభద్రరావు తదితరులు మాట్లాడుతూ విద్యార్థి స్థాయి నుంచే ప్రజల పక్షాన సమస్యలపై స్పందిస్తూ నాయకు నిగా ఆయన ప్రస్థానం ప్రారంభమైందని అన్నారు. ప్రజా సమస్యలపై పార్లమెంటు వేదికగా గళం విప్పిన నాయ కుడు సీతారాం ఏచూరి అని అన్నారు. దేశ సమస్యలపై కీలకమైన నిర్ణయాలు తీసుకుని అందించిన సేవలు గణనీయమైన వన్నారు. పార్టీకి ఆయన లేని లోటు తీరనిదని, జాతీయ అంతర్జాతీయ స్థాయిలో పేరు గడించిన మహోన్నత నాయకుడు సీతారాం ఏచూరి తెలుగువాడవడం గర్వకారణం అని అన్నారు.

అద్భుతమైన ధరలతో టాటా ఈవీ ఫెస్టివల్ ఆఫ్ కార్స్

విశాలాంధ్ర -విజయవాడ (వన్ టౌన్) : తన 'ఫెస్టివల్ ఆఫ్ కార్స్' వేడుకల్లో భాగంగా టాటా మోటార్స్, టియాగో.ఈవీ, పంచ్.ఈవీ, నెక్సాన్.ఈవీలపై అత్యంత సరసమైన ధరలను ప్రకటించింది. నెక్సాన్.ఈవీ కోసం రూ. 3 లక్షల వరకు, పంచ్.ఈవీపై రూ. 1.20 లక్షల వరకు తగ్గించబడ్డాయి. గత నెలలో ప్రారంభించిన కర్వ్.ఈవీకి అనుగుణంగా ఐసీఈ ధరలను కూడా తీసుకురాగలిగింది. ఈ ఆకర్షణీయమైన ధరలతో పాటు, నమ్మశక్యం కాని తక్కువ రన్నింగ్ ఖర్చులు, సైలెంట్, ఈజీ డ్రైవ్‌లు, అలాగే పైన ఉన్న రెండు విభాగాల ఫీచర్ల నుండి కస్టమర్‌లు ప్రయోజనం పొందుతారు. వినియోగదారులు దేశవ్యాప్తంగా ఉన్న 5,500 టాటా పవర్ ఛార్జింగ్ పాయింట్‌లలో దేని నుండైనా ఆరు నెలల పాటు ఉచితంగా ఛార్జింగ్‌ని పొందవచ్చు. ఈ ప్రత్యేకమైన, పండుగ ఆఫర్ అక్టోబరు 31 వరకు పరిమిత కాలానికి మాత్రమే అందుబాటులో ఉంటుందని టాటా ప్యాసింజర్ ఎలక్ట్రిక్ మొబిలిటీ లిమిటెడ్ చీఫ్ కమర్షియల్ ఆఫీసర్ వివేక్ శ్రీవత్స పేర్కొన్నారు.

ఉపాధ్యాయుల దాతృత్వం ఆదర్శనీయం

విశాలాంధ్ర-అవనిగడ్డ : ఉపాధ్యాయుల దాతృత్వం ఆదర్శనీయం అని బేతేల్ చర్చ్ పాస్టర్ బొండాడ పాల్ మేయర్ అన్నారు. శుక్రవారం నదీ పరివాహక ప్రాంతం అయిన మండల పరిధిలోని పాత ఎడ్లంక గ్రామ వరదబాధితులకు మొవ్వ, ఘంటశాల, అవనిగడ్డ, చల్లపల్లి మండలాలకు చెందిన ఉపాధ్యాయులు లక్ష పది వేల రూపాయలు సేకరించి 6 రకాల నిత్యవసర సరుకులు 420 కుటుంబాల వారికి పంపిణీ చేశారు. ఏపీటీఎఫ్ రాష్ట్ర ఉపా ధ్యక్షులు ఈవి రామారావు, కృష్ణాజిల్లా కార్యదర్శి ఆలూరి సురేష్, వినీల, గ్రామ పెద్దలతో పాటు పలువురు పాల్గొన్నారు.

తూనికుంట్ల సేవలు అభినందనీయం

విశాలాంధ్ర-విజయవాడ వన్‌టౌన్: విభిన్న రంగాల్లో కేబీఎన్ కళాశాల కార్యదర్శి తూనికుంట్ల శ్రీనివాసు అందిస్తున్న సేవలు అభినందనీయమని ఎస్‌కేపీవీవీ హిందూహైస్కూల్స్ కమిటీ విద్యాసంస్థల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ వీ నారాయణరావు అన్నారు. అమెరికా లోని సెంట్రల్ యూనివర్శిటీ ఆఫ్ అమెరికా నుంచి గౌరవ డాక్టరేట్‌ను అందుకున్న తూనికుంట్ల శ్రీనివాసుకు ఆ విశ్వవిద్యాలయం నుంచి గౌరవ డాక్టరేట్ పత్రాలు శుక్రవారం అందుకున్నారు. ఈ సందర్భంగా కేబీఎన్ కళాశాల అడ్మినిస్ట్రేటర్స్ ఆధ్వర్యంలో తూనికుంట్ల శ్రీనివాసు అభినందన కార్యక్రమాన్ని హిందూహైస్కూల్స్ కమిటీ విద్యాసంస్థల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కార్యాల యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జీ కృష్ణవేణి, వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ ఎం వెంకటేశ్వరరావు, జూనియర్ కళాశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ టి విజయబాబు, కేబీఎన్ పైన్ డైరెక్టర్ టీ నరేంద్రకుమార్, కళాశాల ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఎన్ శ్రీనివాసరావు తదితరులు తూనికుంట్ల శ్రీనివాసరావును అభినందించారు. డాక్టర్ నారాయణ రావు మాట్లాడుతూ విద్యా, సామాజిక, ఆధ్యాత్మిక, వ్యాపార రంగాల్లో తూనికుంట్ల శ్రీనివాస్ అందిస్తున్న సేవలు అపూర్వమని కొనియాడారు. అధ్యాపకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

నా క్లయింటు అయిన పిరామిల్ క్యాపిటల్ & హౌసింగ్ ఫైనాన్స్ (గతంలో దివాన్ హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్) నందిగామ బ్రాంచ్ వారి సూచనలుమేరకు యావన్మందికి తెలియ జేయునది ఏమనగా, కృష్ణా జిల్లా, జి.కొండూరు మండలం, వెల్లటూరుగ్రామ కాపురస్తుడు బేతు(లేటు)ప్రసాద్‌గారి కుమారుడు శ్రీకాంత్ గారు ది.24-11-2017న మైలవరం యస్.ఆర్.ఓ ద్వారా షెడ్యూలు-1 ఆస్తి(చ.గ.98.6లు)ని శెటిల్‌మెంట్ దస్తావేజు నెం.5826/2017రుగా బేతు మణమ్మ & బేతు సురేష్ గార్ల వద్ద మరియు షెడ్యూలు-2ఆస్తి (చ.గ.193-6లు)ని శెటిల్ మెంట్ దస్తావేజు నెం.5827/2017రుగా బొంతు దక్షిణ జ్యోతి గారల వద్ద నుండి రిజిస్టరు పొంది సర్వహక్కులతో అనుభ వించుచూ ఋణం కొరకు నా క్లయింటును సంప్రదించినారు. షెడ్యూలు-1 ఆస్తి బేతు ఆంటోని మరియు వారి కుటుంబ సభ్యులు 1983కి పూర్వమే మూజువాణి భాగ పంపిణీ రీత్యా బేతు ఆంటోని గారికి రాబడినదని, ఆయన మరణానంతరం వారి వారసులు అయిన బేతు మణమ్మ & సురేష్ గార్లకు సంక్రమించిన దని, ఆయనకు సంబంధించిన డెత్ & ఫ్యామిలీ మెంబరు సర్టిఫికెట్లు (బేతు ఆంటోని గారి) లేవని మరియు షెడ్యూలు-1&2 ఆస్తులకు గత 13సం॥ల లింకు దస్తావేజులు లేవని చెప్పుచూ దిగువ షెడ్యూలు-1&2 ఆస్తులపై ఋణం పొందబోవు చున్నందున షెడ్యూలు ఆస్తులపై ఎవరికైనా ఏవిధమైన అక్షేపణలు, కోర్టు జప్తులు, తనఖాలు ఇతర క్లయిములు వగైరాలు ఉన్న యెడల ఈ ప్రకటన తేదీ నుండి 7రోజులలోగా నాకు గాని, నాక్లయింటుకు గాని వ్రాతపూర్వకమైన ఆధారములతో తెలియ జేయగలరు. గడువులోగా ఎటువంటి క్లయిములు వగైరా రాని యెడల నిష్పేచి ఆస్తిగా భావించి నా క్లయింటు ఋణం మంజూరు చేయుదురని తదుపరి వచ్చు ఎట్టి క్లయిములు షెడ్యూలు ఆస్తులని గాని, నా క్లయింటు హక్కులను గాని బైండ్ చేయజాలవు.

షెడ్యూలు-1:(ద.నెం.5826/2017ఆస్తి) కృష్ణాజిల్లా, జి.కొండూరు(మం), మైలవరం సబ్-రిజిస్ట్రారు వారి యిలాకా, వెల్లటూరు గ్రామ పంచాయితీ ఏరియాలోని, వెల్లటూరు గ్రామ రెవిన్యూ లెక్క దాఖలా వెల్లటూరు గ్రామ ఆర్.యస్.నెం. 151/1, ఇంటి పన్ను దాఖలా డోర్ నెం.7-54రు, అసిస్‌మెంటు నెం.873రు,య.0.02ట్లు లేక చ.గ.96.8లు స్థిరాస్తి ఖాళీ నివేశన స్థలము యావద్విశిష్టములతో సహాకు హద్దులు: తూర్పు: సిద్దుల నాగయ్య గారి స్థలం, దక్షిణం:బేతు ఆరోగ్య స్వామి గారి స్థలం, పడమర: బజారు, ఉత్తరం: బేతు శ్రీకాంత్ గారి స్థలం.

షెడ్యూలు-2:(ద.నెం.5827/2017 ఆస్తి) డిటో షెడ్యూలు దాఖలా య.0-04శెంట్లు లేక చ.గ.193-6లు స్థిరాస్తి ఖాళీ నివేశన స్థలము యావద్విశిష్టములతో సహాకు హద్దులు:తూర్పు: సిద్దుల నాగయ్య గారి స్థలం, దక్షిణం:బేతు శ్రీకాంత్ గారి స్థలం, పడమర: బజారు,ఉత్తరం:బేతు ప్రసాద్ గారి స్థలము.

సాంబేలు ఆంజనేయ ప్రసాద్, అడ్వకేట్
AP LAW FIRM, డోర్.నెం.54-15-13, మధు టవర్స్, ఫ్లాట్ నెం. ఎఫ్.టి.హెచ్.3, భారతీ నగర్, శ్రీనివాసనగర్ బ్యాంక్ కాలనీ, ఐ.సి.ఐ.సి.ఐ బ్యాంక్ ప్రక్కన, విజయవాడ-8. సెల్: 9949533987
విజయవాడ తేది: 13-09-2024

అనుమానాస్పద పరిస్థితిలో మహిళ మృతి

విశాలాంధ్ర- కూచిపూడి : మొవ్వ మండ లం పెదసనగల్లు గ్రామంలోని అయ్యంకి రోడ్‌లో గల రైస్ మిల్ సమీపంలో పంట బోదులోగుర్తుతెలియనిమహిళ (40) మృతదేహం ఉన్న సంఘటన వెలుగు చూసిందని శుక్రవారం కూచిపూడి ఎస్సై ఎం. సుబ్రహ్మణ్యం వివరించారు. పెదస నగల్లు విఆర్వో మరీదుర్ఘూన్సీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించి అనుమానాస్పద మృతి కింద కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మచిలీపట్నం ప్రభుత్వానికి పంపించామని చెప్పారు. దీనిపై ఏమైనా సమాచారం ఉన్న యెడల 08671-252333, 9440796473 నెంబర్లకుఫోనుసమాచారం అందించవలసిందిగా ఎస్సైసూచించారు.

IN THE COURT OF THE HON'BLE
I ADDITIONAL CHIEF JUDGE
CITY CIVIL COURT:
AT: SECUNDERABAD
OS. NO. 126 Of 2022

Between:
M/s Nippon Pipes (Pvt) Ltd, Rep by its Director, Sri Deepak Kumar Binjarajka ...Plaintiff
And
M/s. M/S. VASAVI PIPES & two others ... Defendants
TO
1) **M/S. VASAVI PIPES** Regd Office at: 135,76/18/135/b, Vasavi Pipes, Ramalayam Road, Vijayawada, Krishna, Andrapradesh-520012 Rep by its Partners Smt Anuradha Konduru & Sri Sunil Konduru. **(Defendant No.1)**
2) **Sri Sunil Konduru** S/O.Visweswara Rao Konduru, Cell No.9291614499 **(Defendant No.2)**
3) **Smt. Anuradha Konduru** W/o.Sunil Konduru Cell No. 9246296669 **(Defendant No.3)** Both party no.2 &3 are residing At H.No.21-10/3-104a, SRWA NO.321, Flat No.2, 3rd lane, Sr Nagar, MSN Residency, Vijayawada (Urban), Satyanarayana Puram, Krishna, AP-52001.
Please take notice that the above named Plaintiff has filed the above case against the Defendants herein for Recovery of money a sum of RS.70,97,529/-(Rupees Seventy Lakhs Ninety Seven Thousand Five Hundred Twenty Nine Only) and same is posted to **04-10-2024** for your appearance either in person or through your counsel at 10-30 AM in the above Hon'ble court, if you fail to appear either in person or through your counsel on the above said date and time, the court will pass orders against you in your absence.

"By the court order"
Sd/- SRI G.BALESH Advocate,
Office at: Flat No.201, H.No.:10-3-40/C, Maruthi Apartment, East Marredpally, Secunderabad-500 026. Ph: 98489 92415
Counsel for Plaintiff

చిన్న పిల్లలకు ఫ్లూ టీకాలు వేయించాలి

విశాలాంధ్ర -విజయవాడ (వన్ టౌన్): వర్షాకాలం కావడం, వరుసగా ఇటీవల కురుస్తున్న వర్షాలకు గాను చిన్నపిల్లలు ఫ్లూ బారిన పడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని ప్రముఖ చిన్న పిల్లల వైద్యులు కార్తీక్ రెడ్డి తెలిపారు. శుక్రవారం విజయవాడలోని బ్రైట్ చిల్డ్రన్స్ హాస్పిటల్‌లో కన్సల్టెంట్ పీడియాట్రిషియన్ పీడియాట్రిక్ ఇంటెన్సివిస్ట్ డాక్టర్ బి కార్తీక్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన సీఎంఈలో ఆయన మాట్లాడుతూ ఈ వాతావరణం వల్ల ఇన్ఫ్లు ఎంజా వృద్ధి చెంది అవకాశాలున్నాయన్నారు. ఈ సీజన్‌లో ఫ్లూ ఇన్‌ఫెక్షన్ల పెరుగుదల అధికంగా కనిపిస్తుందని, తేమ, ఉష్ణోగ్రత హెచ్చుతగ్గులు ఫ్లూ వైరస్‌ల వ్యాప్తిని ప్రోత్సహిస్తాయన్నారు. దీని నుంచి కాపాడుకోవడానికి పిల్లల్లో ఫ్లూ వ్యాక్సిన్ తప్పనిసరి వేయించాలన్నారు. ఇండియన్ అకాడెమీ ఆఫ్ పీడియాట్రిక్స్ (ఐఏపి) 6 నెలల నుండి 5 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్న పిల్లలు ప్రతి సంవత్సరం ప్రైమరీ ఇన్ఫ్లుఎంజా ఇమ్యునైజేషన్ పూర్తి చేసిన తర్వాత సమస్యలను నివారించడానికి ఫ్లూ వ్యాక్సినేషన్‌ను పొందాలని సిఫార్సు చేస్తోందన్నారు.

ఒరిజనల్ డాక్యుమెంట్ పోయినది

నా క్లయింట్ ఆంధ్రప్రదేశ్, కృష్ణాజిల్లా, మంటాడ గ్రామం, 6వ వార్డు డోర్ నెంబర్ 2-89 కాపురస్తులైన కోడేబోయిన వెంకటరమణ గారి భార్య అయిన కోడేబోయిన తులసి విజయలక్ష్మి నాకు ఇచ్చిన సమాచారం మేరకు యావన్మందికి తెలియజేయునది ఏమనగా... నా క్లయింట్ ఎన్టీఆర్ జిల్లా, ఇబ్రహీంపట్నం సబ్ రిజిస్టర్ వారు యిలాకా గొల్లపూడి గ్రామ రీసర్వే నెం.04/3 డోర్ నెంబర్ 22-17/1రు సమీపమున గల ప్లాట్ నెంబర్ 150రు దాఖలా చదరపు గజములు 335.77లుగా గల ఖాళీ నివేశన స్థలమునకు చందన బేబీ సరోజినీ గారి వల్ల క్లయిమ్ పొంది ది.18-07-2024న ఉయ్యూరు సబ్ రిజిస్ట్రార్ వారి ఆఫీసులో దస్తావేజు నెంబర్ 11359/2024రుగా రిజిస్టర్ పొంది ఉన్నారు. తదుపరి నా క్లయింట్ ది.20-08-2024 న ఉదయం సుమారు 10 గంటల సమయంలో పై తెలిపిన విక్రయ దస్తావేజుకు లింకు డాక్యుమెంట్ అయిన అనగా చందన బేబీ సరోజినీ గారు, ఇంటెటి పాల్ గారి వల్ల క్రయము పొంది విజయవాడ సబ్ రిజిస్ట్రార్ వారి ఆఫీసులో ది.14-06-1982వ దస్తావేజు నంబరు 5866/1982గా రిజిస్టరు కాబడిన క్రయ దస్తావేజును నిమిత్తం, విజయవాడ, తాలూకా ఆఫీస్ ఎదురు ఫోటోస్టాట్ తీయించుకొనుటకు వెళ్లుచుండగా మార్గం మధ్యలో ఎక్కడో పోయినది. సదరు దస్తావేజు కొరకు ఎంత వెతికినను దొరకలేదు. కావున పై తెలిపిన విక్రయ దస్తావేజు నెంబర్ 5866/1982 ఒరిజనల్ దస్తావేజు ఎవరికైనా దొరికిన ఎడల ఈ క్రింది నా అడ్రసుకు గాని లేదా పై తెలిపిన నా క్లయింట్ అడ్రసుకు కానీ అందజేయవలసిందిగా లేదా నా సెల్ నెంబర్ ఫోన్ చేయవలసిందిగా కోరుచున్నాను.

బాసంశెట్టి రవికృష్ణ, న్యాయవాది
రామారావు వీధి, గాంధీనగర్,
విజయవాడ-520003. సెల్ :9848104501

3200 మందికి అన్నసంతర్పణ

విశాలాంధ్ర-అవనిగడ్డ : మండల పరిధిలోని మోదుమూడి గ్రామ రామాలయంలో ఏర్పాటు చేసిన గణనాధునికి ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహిం చారు. గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 7 వ రోజు అయిన శుక్రవారం వక్రతుండ వినాయకునికి అర్చకుల స్వామి వారికి అభిషే కాలు, పూజలు, అర్చనలు నిర్వహించి 3200 మంది భకులకు అన్న సంతర్పణ నిర్వహించారు.

పాస్‌పోర్ట్ పోయినది

ఎన్.టి.ఆర్ జిల్లా, విజయవాడ, డోర్.నెం.1-34/9/3, 2వ లేన్, ద్వారకానగర్, కృష్ణలంక, విజయవాడ, పిన్ నెం.520 013 నివాసి ఖాజా మొహిబుద్దిన్ కురేషి, తండ్రి: ఖాజా కుతుబుద్దిన్ కురేషి అను నేను నా యొక్క ఒరిజినల్ పాస్‌పోర్ట్ నెం.F6807350 ది. 2-9-2024 న బందరులాకులు బస్‌స్టాప్‌లో ఎక్కి మొగల్‌రాజపురం సిద్దార్థ కాలేజ్ బస్‌స్టాప్ వద్ద దిగాను, ఈ ట్రావెలింగ్‌లో నా పాస్‌పోర్ట్ పోగొట్టుకున్నాను.ఎవరికైనా దొరికిన యెడల పై చిరునామాలో లేదా ఈ క్రింది ఫోన్ నెంబర్‌కి తెలియపర్చగలరు.
9100050607

నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

- మాజీ శాసనసభ్యులు కైలే అనిల్ కుమార్ డిమాండ్

విశాలాంధ్ర-కూచిపూడి : గత నెలలో సంభవించిన అకాల వర్షాలకు, వరద విపత్తుల వల్ల నష్టపోయిన రైతులు రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని పామర్రు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు కైలేఅనిల్ కుమార్ డిమాండ్ చేశారు. ఆయన శుక్రవారం మొవ్వ మండలంలో అయ్యంకి, చినముత్తేవి, అవురుపూడి, కాజ, పెద్దపూడి, రాయుడుతోట, కోసూరు. గ్రామాలలో దెబ్బతిన్న వరి పైరును వైయస్సార్ పార్టీ నాయకులతో, ప్రజా ప్రతినిధులతో కలిసి పరిశీలించారు. ముంపు పాలైన వరి పొలాల నమోదును నిష్పక్షపాతంగా చేసి వరదవిపత్తులమూలంగా దెబ్బతిన్న వరి పైరును నష్టపోయిన రైతులకు కౌలు రైతులకు రాష్ట్ర ప్రభుత్వం నష్టపరిహారం అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమాలలో జడ్పిటిసి రాజులపాటి పార్వతి, ఆయా గ్రామాలసర్పంచులు, ఎంపీటీసీలు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

కిడ్నీ బాధితునికి ఆర్థికసాయం

ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య

విశాలాంధ్ర-పెనుగంచిప్రోలు : పెనుగంచిప్రోలు, మండలంలోని తోటచర్ల గ్రామానికి చెందిన యామర్తి సాంబశివరావు గత కొంతకాలంగా మూత్రపిండాల (కిడ్నీ) సమస్యలతో బాధపడుచున్నాడు. ప్రాణాపాయ స్థితి నుండి కాపాడుటానికి కిడ్నీల మార్పిడి ఖర్చులు నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన రు.4 లక్షలరూపాయల చెక్కుల ఎల్ఓసిని శుక్రవారం రాత్రి గ్రామ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వేముల సైదేశ్వర రావు ఆధ్వర్యంలో జగ్గయ్యపేట శాసనసభ్యులు సభ్యులు శ్రీరామ్ రాజగోపాల్. తాతయ్య లబ్ధిదారునకు అందజేశారు. ఈ సహాయ నిధి మంజూరుకు చొరవ చూపిన గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వేముల వెంకటేశ్వరరావును గ్రామస్తులు ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో గ్రామ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ అధ్యక్షులు వేముల సైదేశ్వర రావు, గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వేముల వెంకటేశ్వర రావు, గ్రామ మాజీ సర్పంచ్ యామర్తి వెంకట నరసమ్మ, కుంటముక్కల ప్రకాష్, జిద్దుగు. కొండలు. టీ.డీ.పి. నాయకులు మరియు కార్యకర్తలు, పాల్గొన్నారు.

హరే కృష్ణ ఫౌండేషన్‌కు ఛానల్ కంపనీ భారీ విరాళం

విశాలాంధ్ర-విజయవాడ లబ్బీపేట: విజయవాడ, గుంటూరు వరద బాధితులకు హరేకృష్ణ మూమెంట్ చారిటబుల్ ట్రస్ట్ అందిస్తున్న విశేషమైన సేవలను గుర్తించి ఛానల్ స్టాఫ్ కంపెనీ భారీ విరాళాన్ని అందించింది. ఫౌండేషన్ రీజినల్ ప్రెసిడెంట్ వంశీధర దాసకు కంపెనీ యండి దోనేపూడి కిరణ్ రూ 12లక్షలు విరాళాన్ని అందించారు. కిరణ్ మాట్లాడుతూ వరద బీభత్సంతో సర్వం కోల్పోయిన బాధితులకు హరేకృష్ణ ఫౌండేషన్ అండగా నిలబడటం అభినందనీయం. లక్షలాది బాధితులకు ఆహారం అందించడంలో కీలక పాత్ర పోషించిందని కొనియాడారు. ఈ సందర్భంగా కంపెనీ ప్రతినిధులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

మండలంలో పోషకాహారా మాసోత్సవాలు

విశాలాంధ్ర- పెదపారుపూడి : మండలం లోని వెంట్ర ప్రగడ గ్రామం నందు ఈరోజు పోషకాహారమాసో త్సవాల కార్యక్రమం జరిగింది. సూపర్వైజర్ ఎం శివ నాగమణి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పోషక విలువలతో కూడిన ఆహారాన్ని తీసుకోవాలన్నారు తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషక విలువలు ఉన్న ఆహారాన్ని ప్రతి ఒక్కరూ తీసుకో వాలని దాని ద్వారా రక్తహీనతకు గురికాకుండా ఉండాలని వివరించారు గర్భవతులు బాలింతలు, పిల్లలు మంచి పోషక విలువలు ఉన్న ఆహారం తీసుకోవాలని లేనిచో రక్తహీనతకు గురిఅవ్వడం వలన కలిగే నష్టాలను గురించి వివరించారు.

సీతారాం ఏచూరి మృతి తీరని లోటు : ఎమ్మెల్యే యార్లగడ్డ

విశాలాంధ్ర-గన్నవరం : సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి ఆకస్మిక మరణం పేదలకు తీరనిలోటని గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ పేర్కొన్నారు. ఆయన మృతి పట్ల యార్లగడ్డ వెంకట్రావు సంతాపం వ్యక్తం చేశారు. దేశ రాజకీయాల్లో సీతారాం అత్యంత గౌరవనీయ వ్యక్తి అని అభివర్ణించారు. కమ్యూనిస్టు పార్టీకి, దేశానికి, ఎంతో సేవ చేసిన ఏచూరి పేదల సమస్యల పరిష్కారం కోసం జరిగిన పలు ఉద్యమాలకు నాయకత్వం వహించారని, ఆయన మృతి బాధాకరమన్నారు. ఏచూరి 1975 ఎమర్జెన్సీ సమయంలో అరెస్టు అయ్యారని గుర్తు చేశారు. సామాజిక కార్యకర్త గా, కాలమిస్ట్ గా గుర్తింపు పొందిన ఏచూరి ..పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడిగా 2005 నుంచి 2017 వరకు రాజ్యసభ సభ్యుడిగా కొనసాగారన్నారు. అధికారం రాదని తెలిసినా కడవరకు సీపీఎం పార్టీలోనే కొనసాగిన ఆయన నేటి తరం నాయకులకు ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. ప్రజా సమస్యల పరిష్కారానికై ప్రజా ఉద్యమాలకే తన జీవితాన్ని అంకితం చేసిన మహా యోధుడు సీతారాం ఏచూరి అన్నారు.

గ్రామసమస్యల పరిష్కారయోధుడు బుజ్జి మృతి

విశాలాంధ్ర-బంటుమిల్లి: ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తున్నంత కాలం గ్రామసమస్యల పరిష్కారం కోసం అహర్నిశలు శ్రమించి అయ గ్రామల ప్రజల హృదయలలో మంచి మన సున్న వ్యక్తిగా పేరొందిన విశ్రాంత ఉద్యోగి ప్రత్తి వెంకట రామకృష్ణరావు (బుజ్జి బాబాయ్) 67 సం॥ గురు వారం రాత్రి మృతిచెందారు. బంటుమిల్లి, కృత్తివెన్ను మండలాల్లోని పలు గ్రామాల్లో గ్రామ పంచాయితీ కార్యదర్శిగా విధులు నిర్వహించి ఉద్యోగ బాధ్యతల నుండి విశ్రాంతి పొందిన రామకృష్ణరావు అయ గ్రామల ప్రజలలో బుజ్జి బాబాయ్ అని పిలిపించుకుని వారి కుటుంబ వ్యక్తిగా మెలిగే వారు. గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న రామ కృష్ణరావు గురువారం రాత్రి 10.30 గంటల సమయంలో మండల పరిధిలోని జానకిరామ పురం గ్రామంలో ఉన్న స్వగృహం వద్ద మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఉద్యోగబాధ్యతలు నిర్వహిస్తున్న కాలంలో కృష్ణాజిల్లా ఉన్నత స్థాయి అధికారుల మన్ననలు పొందడమే కాకుండ అన్ని రాజకీయ పార్టీల నాయకుల నుండి మంచి ఉద్యోగిగా పేరొందారు. రామకృష్ణరావు మృత దేహాన్ని శుక్రవారం ఉదయం నుండి బంటుమిల్లి, కృత్తివెన్ను మండలాల అధికారులు, గ్రామల సర్పంచ్‌లు, పలు రాజకీయ పార్టీల నాయకులు, ప్రజలు సందర్శించి నివాళులర్పించారు.

డాక్టర్ సదాశివరావుకు ప్రతిష్టాత్మక పురస్కారం

- అమెరికన్ కాలేజ్ ఆఫ్ ఫిజిషియన్స్ నుంచి గవర్నర్స్ రికగ్నిషన్ అవార్డు

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): మధుమేహ వ్యాధి చికిత్సా రంగంలో దశాబ్దాలుగా విశిష్ట సేవలందిస్తున్న ప్రఖ్యాత డయాబెటాలజిస్ట్ డాక్టర్ యలమంచి సదాశివరావుకు ప్రతిష్టాత్మక పురస్కారం లభించింది. అమెరికన్ కాలేజ్ ఆఫ్ ఫిజిషియన్స్ ఇండియా చాప్టర్ వారిచే గవర్నర్స్ రికగ్నిషన్ అవార్డు ప్రదానం చేయబడింది. ఇటీవల లక్నోలో జరిగిన ఏసీపీ ఇండియా 9వ వార్షిక సదస్సులో కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ చేతుల మీదుగా ఈ పురస్కారం అందజేయబడింది. మధుమేహ వ్యాధి నియంత్రణకు సుదీర్ఘ కాలంగా డాక్టర్ సదాశివరావు అందిస్తున్న సేవలకు గుర్తింపుగా ఆయనను ఘనంగా సత్కరించిన నిర్వాహకులు గవర్నర్స్ రికగ్నిషన్ అవార్డును అందజేశారు. అవార్డు అందుకున్న అనంతరం బెంగళూరు చేరుకున్న డాక్టర్ సదాశివ రావు, అక్కడ జరిగిన ఓ వైద్య సదస్సులో అతిథిగా పాల్గొని ప్రసంగించారు. మధుమేహ వ్యాధిగ్రస్తుల్లో కాలి పుండ్లకు ప్రత్యామ్నాయ చికిత్సలు అనే అంశంపై ఆయన పేపర్ ప్రెజెంటేషన్ చేశారు. కాలి పుండ్ల చికిత్సకు సంబంధించి అందుబాటులోకి వచ్చిన నూతన క్రీమ్ గురించి తన ప్రసంగంలో డాక్టర్ సదాశివరావు తెలియజేశారు. ప్రతిష్టాత్మక అవార్డు అందుకున్న సందర్భంగా డాక్టర్ యలమంచి సదాశివరావును పలువురు వైద్యులు ఘనంగా సత్కరించారు. సూర్యారావుపేటలోని ఆరిజన్ హాస్పిటల్ నందు గురువారం జరిగిన కార్యక్రమంలో డాక్టర్ సదాశివరావును పుష్పగుచ్ఛాలు, దుశ్శాలువలతో సన్మానించిన వైద్యులు మధుమేహ వ్యాధి చికిత్సా రంగంలో ఆయన అందిస్తున్న సేవలను కొనియాడారు. గత 38 సంవత్సరాలుగా ఉబకాయంపై ఎన్నో పరిశోధనలు చేసి డయాబెటీస్ తగ్గించేందుకు డయాబెటిస్పూట్ అనే విధానాన్ని తీసుకువచ్చామని దీనివలన 90 శాతం సక్సెస్ రేట్ కూడా సాధించామన్నారు. కార్యక్రమంలో డాక్టర్ రాజేంద్రప్రసాద్, డాక్టర్ యలమంచి హిమన, డాక్టర్ ఐశ్వర్య, డాక్టర్ ఆముల్య తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలను ఆదుకుంటా : మాజీ ఎమ్మెల్సీ

విశాలాంధ్ర - విజయవాడ(చిట్టినగర్): విజయవాడ వరద ఉధృతికి చాలా మంది సర్వం కోల్పోయారని, తీవ్రంగా నష్టపోయిన మా కార్యకర్తలను ఆదుకుంటానని మాజీ ఎమ్మెల్సీ బుద్ద వెంకన్న అన్నారు. చిట్టినగర్, కేఎల్‌రావునగర్, రాజ రాజేశ్వరి పేట ప్రాంతాలలో టీడీపీ కార్యకర్తల ఇళ్ళల్లో గృహో పకరణాలు మునిగిపోవడంతో బుద్ద వెంకన్న సతీమణి భూలక్ష్మి, అల్లుడు కాంగ్రేగుల రవీంద్ర నష్టపోయిన కార్యకర్తలకు ఫ్రిజ్జులు, టీవీలు అందజేశారు. ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ ప్రజల బాధలు, కష్టాలు చూసి ఆవేదన కలిగిందని, నా వంతు బాధ్యతగా సీఎం రిలీఫ్ ఫండ్ కు ఐదు లక్షల రూపాయలు విరాళం ఇచ్చానన్నారు. ఇప్పుడు టీడీపీ కోసం పని చేసిన నా కార్యకర్తలను ఆదుకునేందుకు ముందుకు వచ్చి గృహపకరణాలు అందజేస్తున్నమన్నారు. నాకు వైరల్ ఫీవర్ కారణంగా హైదరాబాద్ లోని ఒక ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నానని, నేను రాలేకపోయినా.. టీడీపీ కోసం పనిచేసిన కార్యకర్తలకు నా కుటుంబం అండగా ఉంటదని తెలిపారు. ఇంకా ఎవరైనా నాతో కలిసి నడుస్తూ పార్టీ కోసం పని చేసి, వరదల్లో నష్టపోతే నా దృష్టికి తీసుకురావాలని, తప్పకుండా సాయం అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో పి సిహెచ్ సుబ్బయ్య, 47వ డివిజన్ అధ్యక్షులు నాగోతి రామారావు, 46వ డివిజన్ పోతినూడి లోకేష్ ఈగల సాంబ, తుపాకుల రమణమ్మ, పేరం సత్యానారాయణ, దివిటీ ప్రభుదాస్, మురుగుర్తి ఈశ్వర్, కొనికి కొండయ్య, నెర్జీ రామారావు, ముదిరాజ్ శివాజీ, ఎం నారాయణరావు, సక్కురి మహేష్, లంకలపల్లి తేజ, దంగేటి శివరాం ప్రసాద్, బొక్కం సత్తిబాబు, సక్కు రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

నేడు కవయిత్రి మొల్ల కాంశ్య విగ్రహావిష్కరణ

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : తొలి తెలుగు కవయిత్రి మొల్ల కాంశ్య విగ్రహావిష్కరణ సభ 14న నేడు (శనివారం) తుమ్మలపల్లి కళాక్షేత్రంలో పెద్దఎత్తున నిర్వహి స్తున్నామని మాజీ ఎమ్మెల్సీ,ఆంధ్రప్రదేశ్ కుమ్మర శాలివాహన సంఘం అధ్యక్షులు ఐలాపురం వెంకయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సభకు ముఖ్య అతిథి, ఆవిష్కర్త మైసూర్ మహారాజా,మైసూర్ పార్లమెంట్ సభ్యులు యదువీర కృష్ణదత్త చామరాజ వడియార్ చేతుల మీదుగా జరుగుతుందన్నారు.సభాధ్యక్షులుగా బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు మాజీ కేంద్రమంత్రి దగ్గుపాటి పురందేశ్వరి. ముఖ్య అతిథులుగా రాష్ట్ర మంత్రులు కొల్లు రవీంద్ర, కొలుసు పార్థాసారథి,కందుల దుర్గేష్, ఎస్.సవిత, పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని), వల్లభనేని బాలశౌరితో పాటు పలువురు ప్రజా ప్రతినిధులు విచ్చేయనున్నారని తెలిపారు. తెలుగు కవుల్లో నన్నయ ఎంతటి ఆదికవో కవయిత్రుల్లో మొల్ల అంతటి ఆదికవయిత్రి అన్నారు. కార్యక్రమంలో ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

శని, ఆదివారాల్లో బీమా క్లెయిమ్స్ కేంద్రం

జిల్లా కలెక్టర్ డాక్టర్ జీ.సృజన

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : వరద ప్రభావిత ప్రాంతాల ప్రజల ఆస్తి, నష్టాలకు సంబందించిన బీమా క్లెయిమ్స్ సత్వర పరిష్కారానికి విజయవాడ సబ్ కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన బీమా కేంద్రం శని, ఆదివారాల్లో కూడా పని చేస్తుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ జీ.సృజన శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. బాధితులకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా సెలవు రోజులైన శని, ఆదివారాల్లో కూడా బీమా కేంద్రాలు పని చేస్తాయని, ఈ అవకాశాన్ని వాహనదారులు వినియోగించుకోవాలని సూచించారు. భారీ వర్షాలు, వరదలతో నష్టపోయిన, దెబ్బతిన్న వాహనాలు, ఇళ్లు, దుకాణాలతో పాటు చిన్న, మధ్యతరహా వ్యాపార సముదాయాలు వంటి ఆస్తులకు సంబంధించిన బీమా క్లెయిమ్‌లను త్వరితగతిన పరిష్కరించేందుకు కేంద్రం ఈనెల 9వ తేదీ నుంచి పని చేస్తున్నట్లు తెలిపారు. ఆయా బీమా సంస్థల ప్రతినిదులు ప్రత్యేక కౌంటర్లలో అంబుబాటులో ఉంటారని, ఏ ఒక్కరూ బీమ్ కంపెనీల చుట్టూ తిరగకుండా ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేయటం జరిగిందని తెలిపారు.

సామ్‌సంగ్ గెలాక్సీ ఎస్ 24 అల్ట్రాపై అద్భుతమైన ఆఫర్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్) : భారతదేశంలో అతిపెద్ద వినియోగదారు ఎల్రక్టానిక్స్ బ్రాండ్ సామ్‌సంగ్, తమ ఫ్లాగ్‌షిప్ గెలాక్సీ ఎస్ 24 అల్ట్రా స్మార్ట్‌ఫోన్‌పై ఎన్నడూ చూడని ధరను ప్రకటించింది. ఈ నెల 12 నుండి, గెలాక్సీ ఎస్ 24 అల్ట్రా పరిమిత వ్యవధి ఆఫర్‌లో భాగంగా కేవలం రూ. 1,09,999కి అందుబాటులో ఉంటుంది. ఈ స్మార్ట్‌ఫోన్ అసలు ధర రూ. 1,29,999 కాగా, ప్రత్యేక ధరలో రూ.8,000 ఇన్‌స్టంట్ క్యాష్ బ్యాక్‌తో పాటు రూ. 12,000 అదనపు అప్‌గ్రేడ్ బోనస్ కూడా ఉంటుంది. ప్రత్యామ్నాయంగా, వినియోగదారులు రూ. 12,000 బ్యాంక్ క్యాష్‌బ్యాక్‌ను కూడా పొందవచ్చు. వినియోగదారులు 24 నెలల పాటు నో కాస్ట్ ఈఎంఐ ప్రయోజనం సైతం పొందవచ్చు.

నావాబుపేట గ్రామాన్ని పరిశీలించిన డీసీపీ మహేశ్వర రాజు

విశాలాంధ్ర-పెనుగంచిప్రోలు : పెను గంచిప్రోలు మండలం లోని నావాబు పేట గ్రామాన్ని గురువారం రాత్రి విజయవాడ రూరల్ డీసీపీ కె. ఎం. మహేశ్వర రాజు పరిశీలించారు. ఈ గ్రామంలో ఏ పుడు అల్లర్లు జరుగుతుంటాయి 15సంవత్సరాల క్రితం రెండు హత్యలు కూడ జరిగినవి రెండు నెలల క్రితం ఒక వర్గం పై దాడి జరిగింది ఈ గ్రామం లో ఎపుడు పోలీస్ క్యాంపు నిర్వహించడం జరుగుతుంది. గ్రామంలో అల్లర్లు జరకుండా ఎప్పటికపుడు పోలీస్ నిగా ఏర్పాటు చేశారు.

రైతులను ఆదుకోవాలి

విశాలాంధ్ర- మచిలీపట్నం : ప్రకృతి విపత్తులకు రైతు ఎప్పుడు నష్టపోవాల్సి వస్తుందని, వరదల కారణంగా నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మచిలీపట్నం పరిధిలోని గుండు పాలెం లో ఆయన వరదల కారణంగా మునిగిపోయిన పంట పొలాలను సందర్శించారు . నష్టపోయిన రైతులను వివరాలు అడిగి తెలుసుకోగా ఆ ప్రాంతంలో రైతులు ఈడుపుగంటి అజయ్ కుమార్, తోపాటు ఇతర రైతులు కూడా జరిగిన నష్టాన్ని ఆయనకు వివరించారు. కొత్తగా నారుమడులు వేయడానికి ఒక్కొక్క ఎకరానికి 15000 రూపాయలు ఖర్చవుతుందని వారి ఆవేదనను ఆయన దృష్టికి తీసుకొని వెళ్లడం జరిగినది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధిక వర్షాల వల్ల, వచ్చిన వరదలతో పంటలు నీటా మునిగి అనేక విధాలుగా రైతులు నష్టపోయారని, నష్టపోయిన రైతాంగాన్ని వెంటనే ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. అలాగే రైతుల నష్టాన్ని మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకుని వెళతానని, ప్రభుత్వం నుంచి రైతులకు నష్టపరిహారం అందేలా అన్ని విధాల కృషి చేస్తానని ఆయన రైతులకు హామీ ఇచ్చారు. సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు అక్కినేని వనజ, అక్కినేని చంద్రరావు, రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు సిహెచ్ కోటేశ్వర రావు, మోదుమూడి రామారావు, కోడాటి నారాయణరావు, పమిడిముక్కల రాణి, సిహెచ్ దుర్గ, యర్రం శెట్టి ఈశ్వరరావు, మోదుమూడి నాగరాజు, మోదుమూడి అరుణకుమారి రైతులను పరామర్శించిన వారిలో ఉన్నారు.

విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు అందించాలి

విశాలాంధ్ర విజయవాడ వన్ టౌన్: రాష్ట్ర వ్యాప్తంగావరద పీడిత ప్రాంతాల్లో నివసించే విద్యార్థులు అందరికీ ప్రభుత్వమే ఉచితంగా పాఠ్యపుస్తకాలు, వ్రాత పుస్తకాలు అందజేయాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ ఎఫ్) రాష్ట్ర నాయకులు ఎమ్ సాయి కుమార్ కోరారు. భారీ వర్షాలు, బుడమేరు, కృష్ణానది వరద ముంపు వల్ల రాష్ట్రంలో ముఖ్యంగా ఎన్టీఆర్, కృష్ణా జిల్లాల్లో లక్షల సంఖ్యలో ప్రజలు నిరాశ్రయులయ్యారని, నిలువు నీడ కూడా లేకుండా ఇళ్లలో వస్తువులు అన్నీ వరద నీటికి పూర్తిగా పాడై పోయాయని కాగా ప్రభుత్వం నుండి నిత్యావసర సరుకులు ఇస్తూ అన్నం పెడుతూ ఉన్నారన్నారు. తప్ప పిల్లలకు పుస్తకాలు మాత్రం ఎవ్వరూ ఇవ్వడం లేదని పాఠశాలలు ప్రారంభం అవడం వల్ల విద్యార్థుల భవిష్యత్తు నష్ట పోకుండా వెంటనే పాఠ్య పుస్తకాలు ఇవ్వాలని కోరారు.శుక్రవారం నగరంలో బెంజి సర్కిల్, ఎమ్ జి రోడ్డు , తదితర ప్రాంతాల్లో ప్రైవేటు కార్పొరేటు కళాశాలకు వెళ్లి విద్యార్థులు నుండి వరద బాధితుల సహాయార్థం పుస్తకాలు పెన్నులు, డబ్బులు సేకరించారు. కార్యక్రమంలో విద్యార్థి సమాఖ్య నాయకులు సాధిక్ కరిముల్లా, ఎన్ ఆర్ ఐ కళాశాల ప్రధాన అధ్యాపకులు శ్రీకాంత్ పాల్గొన్నారు.

వరద బాధితులకు ఐదు లక్షల విరాళం

విశాలాంధ్ర- విజయవాడ లబ్బీపేట: వరద బాధితుల సహాయార్థం ది కృష్ణ డిస్ట్రిక్ట్ ఆటో ఫైనాన్షియర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు జయ ప్రకాష్ నారాయణ కుటుంబ సభ్యులు సీఎం చంద్రబాబును కలిసి 5 లక్షల రూపాయల విరాళాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు వారిని అభినందించారు. వరద బాధితులను ఆదుకునేందుకు దాతలు స్వచ్ఛంద సంస్థలు పారిశ్రామికవేత్తలు వ్యాపారవేత్తలు ముందుకు రావాలని ఈ సందర్భంగా జయప్రకాష్ నారాయణ పిలుపునిచ్చారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి : కలెక్టర్

విశాలాంధ్ర- బ్యూరో మచిలీపట్నం : జిల్లా రోడ్డు భద్రత కమిటీ సమావేశం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో శుక్రవారం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో జాతీయ రాష్ట్ర రహదారులలో రోడ్డు ప్రమాదాలకు అవకాశం గల బ్లాక్ స్పాట్స్‌ను గుర్తించి సంబంధిత శాఖల సంయుక్త తనిఖీలు నిర్వహించి ప్రమాదాల నివారణ చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో పటిష్టమైన రోడ్డు భద్రత చర్యలు చేపట్టి రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేయాలని కలెక్టర్ డీకే. బాలాజీ అధికారులను ఆదేశించారు. జాతీయ రాష్ట్ర జిల్లా రహదారుల్లో సూచిక బోర్డులు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని, జిల్లాలో కృష్ణనది, బుడమేరు వరదలకు ముంపెకు గురైన ప్రాంతాల్లో పాడైన ద్విచక్రవాహనాలు బాగుచేయించడం, డీలర్లతో మాట్లాడి స్పేర్ పార్ట్స్ అందించేలా చూడాలని బాధితులకు సహకారం అందించాలని కలెక్టర్ రవాణా శాఖ అధికారులను ఆదేశించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు హెల్మెట్ వినియోగంపై క్యాంపెయిన్ నిర్వహించి, హెల్మెట్ లేని వాహనదారులతో అక్కడికక్కడే హెల్మెట్ కొనుగోలు చేసేలా చూడాలని సూచించారు. ఈ సమావేశంలో ఏఎస్‌పి ఎస్‌వివి ప్రసాద్, ఎన్‌హెచ్‌ఏఐ పిడి శ్రీధర్ రెడ్డి, మోర్త్ అధికారి సుధీర్, జిల్లా ప్రజా రవాణా శాఖ అధికారి వాణిశ్రీ, మచిలీపట్నం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ బాపిరాజు, ఆర్ అండ్ బి ఈఈ శ్రీనివాసరావు, ఎంవిఐ ఎండి ఎల్ సిద్ధిక్ తదితరులు పాల్గొన్నారు.

– స్వచ్ఛతాహి సేవా కార్యక్రమంపై వీడియో కాన్ఫరెన్స్

జిల్లాలో స్వచ్ఛతాహి సేవా కార్యక్రమం నిర్వహణకు తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డీకే. బాలాజీ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఉదయం ఆయన మున్సిపల్ కమిషనర్లు, జిల్లా పంచాయితీ పాఠశాల విద్య, వైద్య, ఆరోగ్య శాఖ తదితర శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్వభావ్ స్వచ్ఛత సంస్కార్ స్వచ్ఛత అనే నినాదంతో ఈ స్వచ్ఛతాహి సేవా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు, ప్రజలకు మరింత అవగాహన కల్పించే దిశగా చర్యలు తీసుకోవాలని, ప్రజలు స్వచ్ఛంద సేవా సంస్థలు, విద్యాసంస్థలు భాగస్వామ్యం కావాలన్నారు. కాన్ఫరెన్స్‌లో జెడ్పీ సీఈఓ ఆనంద్ కుమార్, మచిలీపట్నం, గుడివాడ, ఉయ్యూరు, పెడన, తాడిగడప, మున్సిపల్ కమిషనర్లు బాపిరాజు, బాలసుబ్రమణ్యం, వెంకటేశ్వరరావు, గోపాల్‌రావు, వెంకటేశ్వరరావు, డిపిఓ నాగేశ్వర్ నాయక్, డిఈఓ తాహెరా సుల్తానా, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్‌ఈ శివప్రసాద్, డిఎం అండ్ హెచ్ ఓ డా. గీతాబాయి, ఎన్‌ఐసి ఎడి ఐట సెల్వినా తదితరులు పాల్గొన్నారు.

బాధితులను ఆదుకోవటం అభినందనీయం

జిల్లా కలెక్టర్ డాక్టర్ జీ.సృజన విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : వరద బాధితులను ఆదుకునేందుకు స్త్రీ, శిశు సంక్షేమ శాఖ విశ్రాంత ఉద్యోగులు ముందుకు రావటం అభినందనీ యమని జిల్లా కలెక్టర్ డాక్టర్ జీ.సృజన పేర్కొన్నారు. ఇటీవల వరదలు, భారీ వర్షాలకు గురైన బాధితులను ఆదుకునేందుకు స్త్రీ, శిశు సంక్షేమ శాఖ విశ్రాంతి ఉద్యోగులు సహకారంతో సమకూర్చిన నూతన వస్త్రాల కిట్లను స్థానిక కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం కలెక్టర్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వరద బాధితులను ఆదుకునేందుకు ప్రభుత్వంతో పాటు స్వచ్ఛంద సంస్థలు, ఉద్యోగ సంఘాలు, వ్యాపార వేత్తలు ముందుకొస్తున్నారన్నారు. మహిళా శిశు సంక్షేమ శాఖ పీడీ ఉమాదేవి మాట్లడుతూ విశ్రాంతి ఉద్యోగులు అందించిన సహకారంతో బాధితులకు ఒక్కో చీర, దుప్పటి, లుంగి, టవల్, నైట్ డ్రెస్, శానిటరీ టవల్‌తో కూడిన రూ.లక్ష విలువ కలిగిన కిట్లును 500 కుటుంబాలకు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్రాంతి ఉద్యోగులు సూయజ్, సుహాసినీ దేవీ, అన్నపూర్ణాదేవి, కృష్ణకుమారి, పీడీపీవోలు మంగమ్మ, నాగమణి, ఏపీసీడీవో జ్యోత్స్న అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

వరద బాధితుల సహాయార్థం 'భాష్యం' రూ.4 కోట్ల విరాళం



విశాలాంధ్ర-గుంటూరు సిటీ: ఇటీవల సంభవించిన వరదల కారణంగా సర్వం కోల్పోయిన విజయవాడ వరద బాధితులను ఆదుకునేందుకు భాష్యం విద్యాసంస్థలు తమవంతు సహకారాన్ని అందించాయి. విద్యాసంస్థల తరపున మొత్తం రూ.4 కోట్ల చెక్కును ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి సహాయ నిధికి శుక్రవారం అమరావతి వెలగపూడిలోని సచివాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును కలిసి భాష్యం విద్యాసంస్థల చైర్మన్ భాష్యం రామకృష్ణ, డైరెక్టర్ భాష్యం హనుమంతరావు, భాష్యం రామకృష్ణ తనయుడు భాష్యం సాకేత్ రామ్‌ల చేతులమీదుగా అందజేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ వరదల కారణంగా నష్టపోయిన బాధితు లను ఆదుకునేందుకు భాష్యం విద్యాసంస్థల చైర్మన్ భాష్యం రామకృష్ణ చూపిన చొరవ అభినందనీయమన్నారు. ఆపన్నులను ఆదుకోవడంలో భాష్యం ఎప్పుడూ ముందుంటుందన్నారు. చైర్మన్ రామకృష్ణను ముఖ్యమంత్రి అభినందించారు. రామకృష్ణ మాట్లాడుతూ తన పిలుపు మేరకు స్పందించి సహకరించిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, భాష్యం సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

వరద బాధితులకు ఎస్ఆర్ఎం భారీ విరాళం

– సీఎం సహాయ నిధికి రూ.3 కోట్ల చెక్కు అందజేత

విశాలాంధ్ర-మంగళగిరి : రాష్ట్రంలో వరద బాధితుల సహాయార్థం ఆంధ్రప్రదేశ్ ఎస్ఆర్ఎం యూనివర్సిటీ ప్రో చాన్సలర్ డాక్టర్ పి.సత్యనారాయణన్ ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ.3 కోట్ల విరాళాన్ని అందజేశారు. శుక్రవారం సాయంత్రం అమరావతి సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును కలిసిన డాక్టర్ సత్యనారాయణన్ బృందం రూ.3 కోట్ల చెక్కును సీఎంకు అందజేశారు. రాష్ట్రంలో వరద బాధితులకు బాసటగా రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సహాయ చర్యలు ప్రశంసనీయమని డాక్టర్ సత్యనారాయణన్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎస్ఆర్ఎం యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. సీఎంను కలిసిన వారిలో ఎస్ఆర్ఎం ట్రస్టీ బాలాజీ సత్యనారాయణన్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్(రీసెర్చ్) ప్రొఫెసర్ డి.నారాయణరావు, రిజిస్ట్రార్ ఆర్.ప్రేమ్ కుమార్ ఉన్నారు.

రైతులను ఆదుకుంటాం : ఎమ్మెల్యే

విశాలాంధ్ర-పమిడిముక్కల: సెప్టెంబర్ 13: ఇటివలే తుఫాన్ ప్రభావంతో కురిసిన భారీ వర్షాలకు ఐనంపూడి పరిధిలోని బావా పొలాలు ముంపు గురై పొలాలు ఎలాంటి పైరు వేసుకునటకు అవకాశం లేకుండా ప్రకృతి వైపరీత్యము వచ్చిందని కూటమి రైతుల ప్రభుత్వమని అన్ని విధాలా రైతులను ఆదుకుంటామని ఎమ్మెల్యే వర్ల కుమార రాజా అన్నారు. శుక్రవారం ఐనంపూడిలో ముంపుకు గురైన పొలాల రైతులను పరామర్శించి రైతులు నష్టపోకుండా నష్టపరిహారం అందచేయాలని అధికారులను ఆదేశించారు. ముందుగా ఐనంపూడి వద్ద నున్న అండర్ తన్నెల్‌ని బాగు చేస్తే ముంపు సమస్య తీరుతుందని అన్నారు. వ్యవసా యాధికారి ఎన్.గణేష్ రెడ్డి మాట్లాడుతూ 298 రైతులు 447 ఎకరాల పంట నష్టపరిహారంకి నమోదు చేశామని తెలిపారు. ఈ సందర్భంగా గ్రామంలోని శ్రీ వేణుగోపాలస్వామి దేవాలయం ముందు రోడ్డు వెంటనే నిర్మాణం చేపడతామని తెలిపారు. డ్రైన్లు పూడిక తీయకపోవటంతో ఇలా ప్రతిసంవత్సరం పైరులు ముంపు బారిన పడుతున్నాయని తరువాత నీరు పోవటంతో వరి పైరు చేతికి వచ్చేదని తెలిపారు. ప్రస్తుతం రైతు పరిస్థితి ముందు నుయ్యి వెనుక గొయ్యి లా వుందని అప్పులు చేసి నాటు,పిండి వేశామని ఈ పొలాల్లో ఏమి వేయ్యాలో అర్థం కావడంలేదని అంటున్నారు. కాగ రేగోడు డ్రైన్ మరియు కనకవల్లి (ఐనంపూడి) డ్రైన్లు పొంగి బాడవ వైపు పొలాలను ముంచేత్తటంతో వరి పైరు మాడిపోయి ందని రేగోడు ఆయకట్టు రైతులు ఆందోళన చెందుతున్నారు.దీనిపై వ్యవసాయా ధికారి ఎస్ గణేష్ రెడ్డి వివరణ కోరగా రేగోడు ప్రాంతాల్లో పోలాలు మురుగు నీరుకి మాడిపోయినట్లు అయ్యాని పంట నష్టపరిహారం కొరకు పొలాలను నమోదు చేస్తున్నామని తెలిపారు. మాడిపోయిన పొలాల్లో వేరే పంట వేసుకోవాలని సూచించారు.కార్యక్రమంలో తెదేపా నాయకులు జక్కా శ్రీనివాస రావు లింగమనేని బాబురావు నన్నపనేని వీరేంద్ర బొల్లా వెంకటేశ్వరరావు పరసా రెడ్డి బాబు వీరంకి ప్రభుదాస్ జె.నరసింహ రావు, పలువురు రైతులు అధికారులు పాల్గొన్నారు.